నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
ఆదివారం | 22 ఫిబ్రవరి 2026 | పేజీలు 8


8 లో...


## ప్రభుత్వాసుపత్రులు ప్రజారోగ్య దేవాలయాలు

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


8 లో...

## ఒంగోలును చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పిలుపు


8 లో...

## దేవుళ్లతో ఆటలాడొద్దు జగన్‌రెడ్డి!!

ఈసారి ఆ 11 సీట్లు కూడా రావు: ఎమ్మెల్యే ఇంటూరి



# చకచకా వెలిగొండ పనులు

**సీఎం పర్యటనకు ముందే వేగవంతంగా పనులు**

**సొరంగాలు, ఫీడర్ కెనాల్ పనుల పురోగతిపై అధికారుల దృష్టి**

**25న సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల ముమ్మరం**

సూర్యప్రతినిధి, ఒంగోలు

వెలుగొండ ప్రాజెక్ట్ సొరంగాలు, ఫీడర్ కెనాల్ పనులపై అధికా రులు పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. నిర్మాణ పనుల పురోగతిని వేగవంతం చేస్తూ, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు చేపడుతున్నారు. 25న సీఎం చంద్రబాబు పనులను పరిశీలించనున్న నేపథ్యంలో యం త్రాంగం అప్రమత్తమైంది. ఆదివారం జెసి పులి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు, ఇతర అధికారులు ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక నిర్మాణ దశలను సమీక్షిస్తూ, పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు

మిగతా 6లో




## చెమ్మగిల్లిన మంత్రి కళ్లు

చెక్కుల పంపిణీలో లబ్ధిదారు కన్నీటి కృతజ్ఞతలు

భావోద్వేగానికి గురైన మంత్రి డాక్టర్ స్వామి

8 లో...


# అమృతమూర్తికి అశ్రునివాళి

ఆర్య! స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం॥ మాఘ మాస శుద్ధ పంచమి

మా తండ్రి గారైన

## శ్రీ యర్రగుంట్ల పెద్ద రాజులయ్య గారు

**తేది : 08-02-2026 ఆదివారం స్వర్గస్తులైనారు.**

మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శనం. మీరు మాకు మార్గదర్శి అలుపే తెలియని మీ అహర్నిశ కృషితో మా అందరి జీవితాలకు వెలుగుని ప్రసాదించి మా హృదయ ఫలకాలపై చెరగని ముద్ర వేసిన మీరు మాకు చిరస్మరణీయులు.



కీ॥శే॥ శ్రీ యర్రగుంట్ల పెద్ద రాజులయ్య గారు

మరణం : 08-02-2026

**కుమారులు :**

## యర్రగుంట్ల పెద్ద వెంకటేశ్వర్లు
## యర్రగుంట్ల చిన్న వెంకటేశ్వర్లు

మరియు కుటుంబ సభ్యులు

**పెద్దకర్మ :** తేది : 22-02-2026 ఉదయం గం. 10-00 లకు అద్దంకి, మధురానగర్‌లోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచటమైనది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

కారంచేడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని కొడవలివారిపాలెం జడ్పీ హైస్కూల్ నందు శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉమామహేశ్వరరావు తెలుగు భాష గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. మాతృభాష అయిన తెలుగును నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రపంచం లో ఎన్నో భాషలున్నా అందులో మాతృభాషా చాలా గొప్పదన్నారు.అనంతరం పద్య పఠనం, వ్యాఖ్యానం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యర్రంవారిపాలెం వాసికి గ్లోబల్ ఇంపాక్ట్ 2026 అవార్డు




కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన మున్నంగి నాగిరెడ్డికి గ్లోబల్ ఇంపాక్ట్ 2026 అవార్డు లభించింది. ఈ మేరకు మనం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కే చక్రవర్తి అవార్డును అందించారు. మదర్ సొసైటీ ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాలకు గుర్తింపుగా తనకు ఈ అవార్డు లభించినట్లు నాగిరెడ్డి తెలిపారు. అవార్డుతోపాటు మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుతూ ప్రశంసా పత్రాన్ని కూడా అందించినట్లు తెలిపారు. సమాజ సేవకు తన వంతు కృషి చేస్తానని మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని నాగిరెడ్డి అన్నారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.



## మార్చురీ బాక్సు అందజేత

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులపాలెం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు ముద్దన హరిబాబు దంపతు. సహకారంతో లక్ష రూపాయలు విలువ గలిగిన మార్చురీ బాక్సింగ్ శనివారం మాజీ జెడ్పిటిసి కొల్ల సుభాష్ బాబు శనివారం నాగులపాలెంలోని నాగులపాలెం. గంగ వాటర్ ప్లాంట్ ఆవరణలో ఆవరణలో. రోటరీ సభ్యులకు. అందజేశారు. ముద్దన హరిబాబు. రాణి దంపతులు. గతంలోనూ స్వగ్రామమైన నాగులపాలెం కు ఎనలేని సేవ చేశారని రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు , నాగబైరు శ్రీనివాసరావు , సభ్యులు కొల్లా నరేంద్ర కుమార్ , గడ్డిపాటి శ్రీనివాసరావు , పాబొలు వెంకటేశ్వర్లు , పోలిశెట్టి చంద్రశేఖర రావు, డైరెక్టర్ తేళ్ళ రమేష్ చంద్ర, సభ్యులు అడ్డగడ నాగేశ్వరరావు ,అడ్డగడ రఘుబాబు ,కొల్లా భాస్కరరావు , సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 వ తరగతి లో కలసి చదివిన 1988-89 టైటానిక్ బ్యాచ్ కి చెందిన మరియు నిజాంపట్నం గ్రామానికి చెందిన చింతా రామరాజు అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందాడు రామరాజు అనారోగ్యంగా ఉన్న సమయంలో తోటి స్నేహితులతో అతని ఆర్థిక పరిస్థితిని వివరించారు. నా కుమార్తె వివాహానికి మీరు చేయూతని అందించండి అని కోరాడు ఇంతలో రామరాజు మృతి చెందాడు. బంధుత్వం కంటే స్నేహం గొప్పది అని నిరూపించి మృతుడు రామరాజు పదవ తరగతిలో సదివిన టైటానిక్ బ్యాచ్ కి చెందిన స్నేహితులు అందరూ కలిసి రూ 75 వేలు పైచిలుకు రామరాజు కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, మాజీ సర్పంచ్ నర్రా నాగేశ్వరావు, షేక్ సలీం, నజీర్, మల్లి, స్నేహితులు పాల్గొన్నారు.

# ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను వీక్షించిన ఆదర్శ విద్యార్థులు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: అమరావతి లోని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఇంకొల్లు ఆదర్శ హైస్కూలు విద్యార్థులు వెళ్ళారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాఠశాల విద్యార్థులకు అవకాశాన్ని కల్పించటంతో ఆదర్శ పాఠశాల లోని 6 నుండి 9 వ తరగతి విద్యార్థులు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి ఈ సందర్శనం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది విద్యార్థులు తెలిపారు. సభలో సభ్యులు ప్రజల సమస్యలపై చర్చించడం, చట్టాల రూపకల్పన విధానం, ప్రశ్నోత్తరాల సమయం వంటి అంశాలను విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విద్యార్థులకు శాసనసభ విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ విలువలపై అవగాహన పెరిగింది. ప్రభుత్వ వ్యవస్థ, శాసనసభ కార్యకలాపాలపై ప్రత్యక్ష అనుభవం పొందడం వారు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ప్రేరణనిచ్చింది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు ఆదర పూర్వకంగా విద్యార్థులతో కలిసి ఫోటో దిగారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు గారికి ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇటువంటి విజ్ఞాన యాత్రలు చిరకాల జ్ఞాపకం గా నిలుస్తాయని విజయభాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించిన ఎంఈవో



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణలో భాగంగా మార్టూరు, ద్రోణాదుల, కోలలపూడి, వలపర్ల నాలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరిగాయి. ద్రోణాదుల కాంప్లెక్స్‌కు యంసి హెచ్.వస్రామ్ నాయక్, వలపర్ల కాంప్లెక్స్ కు ఏ. శ్రీనివాసరావు, కోలలపూడి కాంప్లెక్స్‌కు బి.చలపతి, మార్టూరు కాంప్లెక్స్ కు కె. ప్రేమలత నోడల్ అధికారులుగా వ్యవహరించారు. కాంప్లెక్స్ చైర్మన్ల ఆధ్వర్యంలో సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు, మార్పులు చేస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులు కూడా ఆ దిశగా విద్యా బోధన చేయటానికి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని, ప్రాథమిక స్థాయి విద్యార్థుల లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన 75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ ప్రతి పాఠశాలలో త్వరలో పూర్తి అయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమం లో నాలుగు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మరియు సిఆర్పిలు జి.రమేష్ ఎస్.రామారావు, పి.శ్రీనివాసరావు, టి.తిరుపతమ్మ పాల్గొన్నారు.



## విద్యార్థుల నమోదు పెంపుపై కృషి చేయాలి

కారంచేడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని కుంకలమర్రు జడ్పీ హైస్కూల్ నందు కాంప్లెక్స్ సమావేశం ఎంఈఓ జి.శ్యాంసన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గుతుందని వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల నందు అమలవుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో 14 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఎంఈఓ 2 వెంకటేశ్వర్లు కాంప్లెక్స్ చైర్మన్ బాల ప్రసాద్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమగ్ర గ్రామాభివృద్ధికి పరిశుభ్రతే మొదటి అడుగు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలం పరిధిలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం శ్రద్ధగానూ, ఉత్సాహభరితంగానూ నిర్వహించారు. ప్రభుత్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంత ముఖ్యమో చాటి చెప్పేలా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచారు. తదనంతరం విద్యార్థులు, అధికారులు కలిసి మానవ హారం రూపంలో నిలబడి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ప్రజలకు పరిశుభ్రత, చెత్త నిర్వహణ,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు, డిప్యూటీ ఎంపీడీవో, ఏపీవో మోషే, డాక్టర్ శ్రీనాథ్, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది, ఎంఆర్పి సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసు సిబ్బంది, క్లాప్ మిత్రులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పర్చూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

పర్చూరు. మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యలయం ఆవరణలో పెరుకుపోయిన చెత్తను కార్యాలయం సిబ్బంది తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. పర్చూరు వీఆర్వోపై శ్రీనివాసరావు వీఆర్వో హుస్సేన్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ1 సమ్మిట్‌లో కాంగ్రెస్ తీరు హేయం



**సూర్యప్రతినిధి, మార్కాపురం**

దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఏఐ సమ్మిట్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ సాంకేతిక రంగంలో భారత్ తన సత్తా చాటుతూ గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందుతున్న ఈ కీలక సమయంలో కాంగ్రెస్ పార్టీ దీనిని జీర్ణించుకోలేక దుష్ప్రచారానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు.దేశ గౌరవం, ప్రతిష్ట కంటే కాంగ్రెస్ పార్టీకి రాజకీయలే ముఖ్యమని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరుగుతున్న సమ్మిట్ వేదిక సమీపంలో చొక్కాలు విప్పి నిరసన వ్యక్తం చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.



## నిశ్చయతాంబూలాల వేడుకలో అన్నా, జంకె

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట గ్రామ పంచాయతీ కొట్టాలపల్లి గ్రామంలో గుంజా గురవయ్య (సర్పంచి) కుమార్తె నిచ్చయ తాంబూలాలు కార్యక్రమంలో మార్కాపురం వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో శెనగల కోనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని అన్ని గ్రామాలలో మార్క్ఫెడ్ ద్వారా శనగల కొనుగోలు వచ్చే వారం నుండి మొదలవుతుందని మండల వ్యవ సాయ అధికారిణి ఎన్ మేరమ్మ తెలియ జేశారు. శనగ పైరు వేసిన రైతులు తప్పకుండా పంట నమోదు చేయించుకొని ఉండాలని తెలిపారు. దుద్దుకూరు, కొణికి. గంగవరం గ్రామాలకు గంగవరం లోని పిఎసిఎస్ వద్ద శన గల కొనుగోలు కార్యక్రమం మొదలవుతుం దన్నారు. ఇంకొల్లులోని మార్కెట్ యార్డు లో మిగతా గ్రామాలు వారు శనగలు విక్రయిం చవచ్చున్నారు. శనగలు మార్క్ఫెడ్‌కి అమ్ముకో దలచిన రైతులు తప్పని సరిగా తమ యొక్క రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. శనగలను ఒక క్వింటాకు రు. 5,875 రూపాయలకు కొనుగోలు చేయబడుతుందని మేరమ్మ వివరించారు.

## మిన్నేకళ్ళులో చోరీపై కేసు నమోదు



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని మిన్నేకళ్ళు గ్రామంలో శుక్రవారం రాత్రి గాడిపర్తి కోటేశ్వరరావు ఇంట్లో చోరీ జరిగినట్లు ఈ ఘటనలో ఒక బంగారు గొలుసు రెండు చిన్నపిల్లల ఉంగరాలు చోరీకి గురైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మేదర మెట్ల పట్టాభి రామయ్య తెలిపారు క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు.

## చెర్లోపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

### బాధితులకు ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ



కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు సమీపంలోని చెర్లోపాలెం వద్ద ఈ మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి, రోడ్డు మార్జిన్‌లోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. నెల్లూరుకు చెందిన దంపతులు, పిసిపల్లి మండలం పెద ఇర్లపాడు గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి, తిరిగి నెల్లూరు వెళుతున్నారు. చెర్లోపాలెం సమీపంలో కారు అదుపుతప్పి, రోడ్డు పక్కనున్న వెంకట్ ఫుడ్ కోర్ట్ సమీపంలోకి దూసుకెళ్లింది. దంపతులిద్దరూ స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఇదే సమయంలో అటుగా వెళుతున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. దంపతులను పరామర్శించి యోగక్షేమాలు కనుక్కున్నారు. అనంతరం వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపించారు.

## పచ్చవ సచివాలయాన్ని సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో సచివాలయంలో జిఎస్డబ్ల్యు అధికారి పి.సుబ్బారావు శనివారం సాయంత్రం సందర్శించగా అక్కడ నలుగురు సచివాలయ సిబ్బంది ఉండటం అవాకయ్యారు. ఇక్కడ ఎంతమంది సిబ్బంది ఉన్నారని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా ఏడుగురు గాను నలుగురు ఉన్నారని మిగిలిన వారు ముగ్గురు ఇప్పుడే వెళ్లారని సమాచారం ఇచ్చారు. అంటే సాయంత్రం కూడా ఐదు గంటల వరకు సిబ్బంది ఉండటం లేదా అంటూ ఆరా తీశారు.

# పూరిల్లు దగ్ధం లక్షల్లో ఆస్తి నష్టం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమైన సంఘటన మండల సమీప గ్రామమైన కొత్తపాలెం లో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితుడు కుంచే హేమ సుందర రావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి భోజనాలు అయినా అనంతరం విశ్రమించామన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో కట్టుబట్టలతో బయటకు వచ్చామన్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారని. అయినప్పటికీ పూర్తిగా ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు హేమ సుందర రావు తెలిపారు. ఇంటిలో రెండు పోర్షన్లలో తన తండ్రి కుంచే శ్రీనివాసరావు, మరో భాగంలో తాము ఉంటున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంలో 20 సవర్ల బంగారం, లక్షల్లో నగదు, మినుము బస్తాలు ముడి బియ్యం, రెండు బీరువాలు టీవీలు, ఫ్రిజ్ అగ్నికి ఆహుతి అయ్యా యన్నారు. పూర్తిగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మండల రెవెన్యూ అధికారి ఆదేశాల మేర విఆర్ఓ జి రాజరాజేశ్వరి సంఘటన స్థలానికి విచ్చేసి పరిశీలించిన అనంతరం ప్రభుత్వ సాయంగా 25కిలోలు బియ్యాన్ని బాధితుల కుటుంబా నికి అందించారు. వేమూరు విద్యుత్ శాఖ ఏఈపి శ్రీనివాసరావు తన సిబ్బందితో వచ్చి పరిస్థితిని సమీక్షించారు. నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, పెనుమర్రు సాగునీటి సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం రూ 5 వేల నగదు అందించారు. గ్రామ ఉపసర్పంచ్ సోమరవుతూ శివపద్దయ్య, టిడిపి నాయకులు లంకోజి మల్లేశ్వరరావు, గోపాలం రామ బసవ ప్రసాద్, లంకోజి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తోట వెంకట సుబ్బారావు తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

# కోడిపందెం స్థావరంపై దాడులు

**రూ.29,500 నగదు స్వాధీనం - 8 మంది అరెస్టు, వాహనాలు స్వాధీనం**

సూర్యప్రతినిధి, ఒంగోలు: అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ప్రకాశం జిల్లా పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ముమ్మరం చేశారు. ఈనేపథ్యంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ యు. సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై సుదర్శన్, ఏఎస్ఐ మహబూబ్ బాషా మరియు సిబ్బంది కలిసి గోనుగుంట గ్రామంలో కోడిపందెం జరుగుతున్న సమాచారంపై దాడులు చేపట్టారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొలాల్లో ఏర్పాటు చేసిన కోడిపందెం స్థావరంపై ఆకస్మికంగా దాడి చేసి కోడిపందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 6 మోటార్ సైకిళ్లు, 9 సెల్‌ఫోన్లు, ఐదు కోళ్లు మరియు రూ. 29,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే వెంటనే డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారం అందించాలని ప్రజల ను కోరారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పోలీసులు పేర్కొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం

**కోడిపందెం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు - అదుపులో ఎనిమిది మంది**



చీమకుర్తి, మేజరన్యూస్: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై సుదర్శన్, ఏఎస్ఐ మహబూబ్బాషా, సిబ్బంది చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోనుగుంట గ్రామ పొలాలలో కోడిపందెం స్థావరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 6 మోటార్ సైకిళ్లు, 9 సెల్ ఫోన్లు, ఐదు కోళ్ళు మరియు రూ. 29500లు నగదు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.



## అగ్ని ప్రమాదంలో రూ.1.90 లక్షలు నష్టం

అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని చినగానకపాలెం వద్ద గల రైస్ మిల్లులో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో రూ. 1.90లక్షల నష్టం సంభవించింది. అద్దంకి అగ్నిమాపక అధికారి వెంకట్రావు అందించిన సమాచారం మేరకు చినగానకపాలెం లోని రైస్ మిల్లులో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రైస్ మిల్లులోని వస్తువులు పాత గోనె సంచులు అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మొత్తం విలువ 4 లక్షలుండగా అందులో రూ. 1.90 లక్షల నష్టం జరిగింది. రూ. 2.90లక్షల నష్టాన్ని కాపాడగలిగామని అగ్నిమాపక అధికారులు తెలిపారు.

## జాతీయ చెస్ పోటీలకు కదిరి బాబురావు కళాశాల విద్యార్థి ఎంపిక



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ఇటీవల ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం అధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో మండలంలోని కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న యన్.లహరి అను విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి మహిళా చెస్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ నెల 21వతేది నుండి 23వతేది వరకు విశాఖపట్నం గీతం యూనివర్శిటీలో జరిగే నేషనల్ చెస్ ఛాంపియన్ షిఫ్ పోటీలో లహరి పాల్గొంటున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈసందర్భంగా రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో మంచిప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై వ్యవసాయ కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చిన లహరికి మాజీ ఎమ్మెల్యే, కెబిఆర్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు కదిరిబాబురావు, చైర్మన్ కె.వి. ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు అభినందించి విద్యార్థిని లహరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## డిఎస్సీలో అధిక పోస్టులు వచ్చేలా కృషి చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్:రాష్ట్రప్రభుత్వం త్వరలో వేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకాశం జిల్లాకి అధిక ఉపాధ్యాయ పోస్టులు వచ్చేలా కృషి చేయాలని డిఎస్సీ అభ్యర్థులు శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నీ కలసి వినతి పత్రం అందజేశారు. గత డీఎస్సీలో స్వల్ప మార్కులలో తాము ఉద్యోగాన్ని కోల్పోయామని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో అధిక పోస్టులు మన జిల్లాకు వచ్చేలా చూడాలని వారు కోరారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సామాజిక సేవకుడుగా గౌస్‌బాషా గుర్తింపు

సిఎస్‌పురం,మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన నవోదయ హ్యూమన్ రైట్స్ రాష్ట్రప్రతినిధి డాక్టర్ షేక్ గౌస్ బాషా సమాజసేవల్లో విస్తృతంగా పాల్గొని ప్రజలకు అందిస్తున్న సేవలు అదేవిధంగా అవగాహన సదస్సులు నిర్వాహణను గుర్తించి జాతీయ మానవహక్కుల సంస్థ నుండి జాతీయ ఉత్తమ సమాజ సేవకుడుగా గుర్తిస్తూ ఉత్తమసేవకుడు అవార్డును పోస్ట్ ద్వారా పంపినట్లు అవార్డు గ్రహీత గౌస్ బాషా తెలిపారు. ఈసందర్భంగా జాతీయ మానవహక్కుల సంస్థ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆంతోనీరాజు డాక్టర్ గౌస్ బాషాను అభినందిస్తూ మెమోంటో ప్రశంసాపత్రం పంపించినట్లు గౌస్ తెలిపారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం: ఎస్‌బిఐ నెట్ వర్క్ జనరల్ మేనేజర్ శైలేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్:వికసిత్ భారత్ లక్ష్యసాధనలో చిన్న మధ్య తరహా పరిశ్రమలులు ఎంతో కీలకమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెట్ వర్క్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ అన్నారు. దేశ నిర్మాణంలోనూ ఉపాధి కల్పనలోనూ ముందు వరుసలో నిలిచే ఎం.ఎస్.ఎం.ఈలకు ఎస్.బి.ఐ. అండగా నిలుస్తోందన్నారు. ఒంగోలు రీజనల్ పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత ఆయన అద్దంకిలోని బ్యాంక్ శాఖను తనిఖీ చేశారు. అనంతరం ఒంగోలులోని మెయిన్ బ్రాంచిలో వెల్త్‌హబ్‌ను ప్రారంభించారు. ఒంగోలు రీజనల్ పరిధిలోని చీఫ్ మేనేజర్లతో ప్రత్యక్షంగానూ మేనేజర్లతో దృశ్య మాధ్యం ద్వారా మాట్లా డారు. సాయంత్రం ఎం.ఎస్.ఎం.ఈ ప్రతినిధులు, బిల్డర్లతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. అలాగే, బ్యాంక్ పరిధిలోని అత్యంత విలువైన ఖాతాదారులతో ప్రత్యేకంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణకుమార్, పి.ప్రభు, ఆర్.ఏ.సి.పి.సి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.శ్రీరామ్, హెచ్.ఆర్ మేనేజర్ నళినీకాంత్, ఎం.ఎస్.ఎం.ఈ చీఫ్ మేనేజర్ సాయి ప్రభాకర్, ఒంగోలు మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ దంతేశ్వరరావు, వెల్త్ హబ్ మేనేజర్ తిరుపతి రావు, క్రెడాయి సభ్యులు, బిల్డర్‌లు రఘురామయ్య, రాజేంద్ర, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రతినిధులు మెస్సర్స్ హనుమ ఎంటర్ ప్రైజెస్ నుంచి చుండూరి రవిబాబు, మెస్సర్స్ హేమ ఎగ్జిమ్స్ నుంచి ఎన్.మల్లేశ్వరరావు, మెస్సర్స్ గుప్తా గోల్డ్ హౌస్ నుంచి జె.ఎస్.టి.రాజ్ కుమార్, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు కె.రవికుమార్, వేదం రాజేష్ బాబు, హరతి, కె.జానకిరామయ్య పాల్గొన్నారు.





## గోవాలో గ్రామీణ పర్యాటకంపై కలెక్టర్ బృందం అధ్యయనం

**సూర్యప్రతినిధి, బాపట్ల**

గోవా అధ్యయన పర్యటనలో భాగంగా మూడో రోజు ఏపీ బృందం శనివారం దక్షిణ గోవా ప్రాంతంలో విస్తృతంగా పర్యటించింది. బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ నాయకత్వంలోని ఈ బృందం గ్రామీణ నేపథ్యంలో ప్రశాంత సముద్రతీర ప్రాంతాల్లో అమలవుతున్న పర్యాటక విధానాలను క్షుణ్ణంగా పరిశీలించింది. గోవా రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు అక్కడి నిర్వహణ విధానాలను వివరించారు.మొదటగా బృందం దక్షిణ గోవాలోని కోల్వా సముద్ర తీరాన్ని సందర్శించింది. ఉత్తర గోవా తీరాలతో పోలిస్తే ప్రశాంత వాతావరణం, నియంత్రిత పర్యాటక కార్యక్రమాలు బృందాన్ని ఆకట్టుకున్నాయి. గాలి పారాచూట్ సవారి, జల మోటారు వాహన విహారం, వేగ నౌక ప్రయాణం, అరటి ఆకార నౌక సవారి వంటి జల వినోదాల్లో పాటిస్తున్న భద్రతా నిబంధనలు, అనుమతి విధానం, ప్రాంతాల విభజన విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.అనంతరం సుగంధ ద్రవ్యాల తోటను సందర్శించిన బృందం సాగు విధానం, ఆరోగ్య ప్రయోజనాలు, సందర్శకులకు అవగాహన కల్పించే మార్గదర్శక విహారాలను గమనించింది. జీడిపప్పు తయారీ ప్రక్రియ, జీడిపండుతో తయారుచేసే స్థానిక మద్య తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించింది. ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా గోవాలోని భగవాన్ మహావీర్ వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న గృహవసతి కేంద్రం నిలిచింది.ఈ పర్యటనలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, చీరాల తహసీల్దార్ కె. గోపికృష్ణ, మండల అభివృద్ధి అధికారి ఎం. రాజేష్ బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ షేక్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రణాళిక నిర్వాహకులు శివ శరణ్, సజిత్ షేక్ పాల్గొన్నారు.




## పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం

**- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన**

**సూర్యప్రతినిధి, బాపట్ల**

పరిశుభ్రత తోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చీరాల పట్టణంలో శనివారం జరిగింది. రైల్వే స్టేషన్ నుంచి ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యర్థ రహిత పాలన అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వీధులలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిం చారు. మార్గమధ్యంలో టిఫిన్ సెంటర్లు, హోటళ్ల వద్ద పరిశుభ్రతపై నిర్వాహకులకు ఆర్డీవో టి.చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం సమైక్యతను చాటుతూ పాఠశాలలో మానవహారం నిర్వహించారు. నా ఇంటిని, పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతానంటూ అందరి చేత ఇంచార్జి కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 26వ తేదీన రేపల్లెలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రాలను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ భావన వశిష్ట విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పి సుబ్బయ్య, సిపిఓ షాలేము రాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయి వైసిపి: ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఫోటోలను చెప్పులు, షూలు వేసుకొని నిండు సభలో నినాదాలు చేస్తూ రాజకీయం చేసే నీచ్యానికి దిగారు అని ఎమ్మెల్యే నరేంద్రమోరాజు అన్నారు. శనివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ మత విశ్వాసాల పట్ల, తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయాలు, సంస్కృతి పట్ల జగన్ రెడ్డికి ముందు నుంచి చిన్న చూపే ఉందని, శ్రీవారు నడయాడు మాడవీధుల్లో చెప్పులతో తిరిగి స్వామివారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘనుడు జగన్ రెడ్డి. రామతీర్థంలో రాములవారి శిరస్సు ఖండన చేయడం వంటి దాస్టికానికి ఓడిగట్టారని దుయ్యబట్టారు. వందలాది హిందూ దేవాలయాలపై దాడులు చేయించిన ఘనత జగన్ రెడ్డి దేనని, అలాంటి దోషలను శిక్షించకుండా హిందువులకు మనోధైర్యం ఇవ్వకుండా కనీసం ఖండించకుండా ఐదేళ్లు జగన్ రెడ్డి హిందూ మత్తానికి వ్యతిరేకి అని ముద్ర వేసుకున్నారు. వైసిపి హయాంలో సుమారు 300 కి పైగా దేవాలయాలపై దాడులు జరిగాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించాలి కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏ రోజు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు ఇవ్వకుండా హిందూ సాంప్రదాయాలను అవమానించాడని తెలిపారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తో ఆటలాడుతున్నాడు కాబట్టి 11 సీట్లు కు పడిపోయాడని అయినా సిగ్గు బుద్ధి రాలేదని వైసీపీకి మంచి బుద్ధి ప్రసాదించాలని ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు అన్నారు. సమావేశంలో బావుడా చైర్మన్ బాపట్ల జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, మాజీ కల్లుగీత కార్మిక చైర్మన్ జయప్రకాష్ నారాయణ, జనసేన బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, బిజెపి. పట్టణ అధ్యక్షుడు బ్రహ్మాండం బాల నారాయణ, నాటక కళాపరిషత్ బోర్డు మెంబర్ మందపాటి ఆంధ్రయ, తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లం గోపి, శ్యాము, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని తాటిచర్ల పంచాయతీ నందు ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి మరో ముందడుగుగా శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ ఘనంగా ప్రారంభమైంది స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు నాణ్యమైన మొక్కజొన్న విత్తనాలు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి సాంకేతిక ఆధునికతను అందించడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రైతు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది అని తెలిపారు. అనంతరం శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీను పరిశీలించి వాటి పనితీరు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం శ్రీరామ కంపెనీ యాజమాన్యం శాలువ పూల మాలతో నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కంబం గిద్దలూరు మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు పూనురి భూపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య, నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 50 పడకల ఆయుష్ ఆసుపత్రి మంజూరు: ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో చేసిన ప్రయత్నాలకు ఫలితంగా గిద్దలూరులో 50 పడకల సమగ్ర ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి రూ.15 కోట్ల పరిపాలనా అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.2 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. గిద్దలూరు ప్రాంత ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ ఆసుపత్రి మంజూరు కోసం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లడం జరిగింది. చివరకు ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి ఈ ఆసుపత్రిని మం జూరు చేయడం గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఒక ముఖ్యమైన అడుగు. ఈ సమగ్ర ఆయుష్ ఆసుపత్రి ఏర్పాటుతో గిద్దలూరు, పరిసర ప్రాంతాల ప్రజలకు ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి వైద్య సేవలు ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు అవసరమైన వైద్య, విద్య, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శాసన సభ్యుల వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## సంపూర్ణ పారిశుద్ధ్యం నిర్మూలనతోనే ఆరోగ్యకరం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సంపూర్ణ పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యక రమైన జీవనం కొనసాగించ గలుగుతామని, గ్రామా లలో సంపూర్ణ పారిశుద్ధ్య అమలుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంద్ర.. స్వర్ణాంధ్ర పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని శాసనసభ్యులు నక్క ఆనందబాబు తెలిపారు.నియోజకవర్గ కేంద్ర మైన వేమూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పంచాయతీ సర్పంచ్ శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆనందబాబు మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పేరుతో గ్రామాల లో పారిశుధ్యం సక్రమంగా అమలు జరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అదే రీతిలో ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యం వంతమైన జీవనం కొనసాగించగలుగుతారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు అంతకుముందు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించారు. పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జరీనా పర్వీన్,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,డాక్టర్ కనకాల మధుసూదన ప్రసాద్,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,డిప్యూటీ ఎంపీడీవోలు కోటేశ్వరరావు,సుభాష్ చంద్రబోస్,ఏపీఎం శోభన్ బాబు, పంచాయతీ కార్యదర్శి భూపతి రెడ్డి,టిడిపి నాయకులు బండారు సూరిబాబు, వేల్పుల రవి ప్రసాద్,సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు,వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో 7423 మెట్రిక్ టన్నుల యూరియా

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి 7423 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజను కు సంబంధించి 7423 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి శనివారం నుండి రాబోయే 21 రోజులకు గాను 7423 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1371 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 622 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 162 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2289 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2734 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 216 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 29 మెట్రిక్ టన్నుల యూరియా, 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266. 50. యూరి యా ను ధరకు మించి విక్రయించిన వారిపై చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ తెలిపారు.



## టిడిపి కార్యాలయం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బాపట్ల , మేజర్‌న్యూస్: నేడు బాపట్ల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల సమీపంలో ప్రభుత్వం కేటాయించిన 2 ఎకరాల స్థలంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయం శంఖుస్థాపన అనంతరం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ వేపాటి చిరంజీవి రావు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, విచ్చేస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: మంత్రి స్వామి





జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత చేసుకోవాలంటే మన అందరి బాధ్యతని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటేశ్వర్లు రావు ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరుగుమల్లిలో స్వయంగా చీపురు పెట్టి చెత్తను ఊడ్చి గ్రామాల పచ్చదనం పరిశుభ్రతపై పెంపుకు సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గత 14నెలల నుంచి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మరోసారి గుర్తు చేశారు. నాడు జగన్ చెత్త పై పన్ను వేసి ప్రజలకు వేధిస్తే నేడు మేము చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని మరోసారి మంత్రివర్యులు గుర్తు చేశారు ప్రజల నుంచి చెత్త సేకరించి దానికి బదులుగా వారికి నిత్యవసర సరుకులు కూడా ఈ కూటమి ప్రభుత్వం అందిస్తుందని మరోసారి గుర్తు చేశారు. అయితే వైసీపీ నేతలు చివరకు దేవుడితోను నీచ రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. శాసనమండలిలో వైసీపీ సభ్యులు చెప్పులు వేసుకుని వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని అప్రమితం చేస్తున్నారని ఈసందర్భంగా అని తెలిపారు. సిగ్గులేకుండా మళ్ళీ బకాయిస్తున్నార న్నారు. జగన్ కళ్ళలో ఆనందం కోసం వెంకటేశ్వర స్వామితో ఆటలాడుతున్నారా బొత్స పేరులోనే సత్యం ఆయన మాట్లాడే వాన్ని అసత్యాలని మంత్రి శాసన మండలి బొత్స సత్యనారాయణ దువ్వబట్టారు ఈ పచ్చదనం కార్యక్రమం గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త వల్ల ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికాలపై ఉందని మరోసారి గుర్తు చేశారు అయితే ఇది నిత్యం కార్యక్రమం శుభ్రత పరిశుభ్రత పై నిర్లక్ష్యం వహించకూడదని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఎస్సీ కాలనీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్మశానం బాటకు దారి కల్పించాలని అక్కడ కాలనీ ప్రజలు మంత్రివర్యులకు మొరపెట్టుకున్నారు. వీరి వెంట జడ్పీ సీఈఓ చిరంజీవి, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిఎల్‌డిఓ సువార్తమ్మ డిఎల్‌పిఓ పద్మ ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ బెల్లం సత్యం, మండల టిడిపి సీనియర్ నాయకుడు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, తాసిల్దార్ పి.మురళి, ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, జివిస్టి డబ్ల్యూ అధికారి పి.సుబ్బారావు, గ్రామ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి, కే.ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, దానగుణం, భక్తికి ప్రతీక రంజాన్ మాసం

### రంజాన్ మాసం ఉపవాస క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రమశిక్షణ, దానగుణం, భక్తికి ప్రతీక ఈ రంజాన్ మాసం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రచురించిన రంజాన్ మాసం ఉపవాసం కేలండర్‌ను శనివారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పాటించి, అల్లాహ్ దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షులు బండారు మదన్, టీవీ శ్రీరామ్ మూర్తి, గుంటూరు రాంబాబు, పెద్ది శెట్టి వరలక్ష్మి, బొడ్డపాటి వెంకట్, షేక్ సిలార్, మహమ్మద్ ఖాన్, అహ్మద్ ఖాన్, అక్బర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు మేజర్‌న్యూస్ : మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డులో గొట్టిపాటి అతిథి గృహంలో 85మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు 85 మంది లబ్ధిదారులకు సుమారు రూ.52లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అద్దంకి టౌన్ బలికొరవ సంతమాగులూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు పుట్ట వారి పాలెం సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్న బోయిన గురు యాదవ్ పసుపులేటి కోటేశ్వరరావు వసంత వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

### శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు ప్రతి నెల 3వ శనివారం నిర్వహించు " స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ మార్కాపురం' కార్యక్రమంలో భాగంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డీవో, బిజెపి నాయకులు ఏలూరి రామచంద్రారెడ్డి మొదటగా కాలేజీ రోడ్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాలేజీ రోడ్డులో ఉన్న రాఘవేంద్ర ఫర్నిచర్ షాప్ ఎదుట రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి పంపిన సందేశాన్ని వినిపిస్తూ ప్రతి ఒక్కరి చేత ప్రమాణ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని మనం కాపాడితే అది భావితరాలకు ఎంతో మేలు చేస్తుందని ప్రతి ఒక్కరు తమ ఇంటి గురించి ఆలోచిస్తూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# ఆయుష్ సేవలు ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జీజీహెచ్ ఆవరణలో రూ.50 లక్షలతో ఆయుష్ వైద్యశాఖకు శ్రీకారం**

**నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆయుష్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు జీజీహెచ్‌లో ఆవరణలో రూ.50లక్షలతో నిర్మితం కానున్న ఆయుష్ వైద్యశాల నూతన భవనానికి దామచర్ల భూమిపూజ చేశారు. ముందుగా ఎమ్మెల్యే దామచర్లకు ఆయుష శాఖ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ శేఖర్ రాజు, వైద్య బృందం సాదర స్వాగతం పలికారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయుష్ సేవలు ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన భవనం కూడా నిర్దేశిత సమయంలో పూర్తి కావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జీజీహెచ్ సూపరిండెంట్ నామినేని కిరణ్ మాట్లాడుతూ జీజీహెచ్‌లో ఆయుష్ వైద్యశాల ఉండటం ఎంతో సంతోషం అన్నారు. అన్నీ రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, ప్రజలు కూడా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ శేఖర్ రాజు మాట్లాడుతూ ఆయుష్ శాఖ సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ఆయుష్ వైద్యశాలల నూతన భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. రూ.50లక్షలతో జీజీహెచ్ ఆవరణలో ఆయుష్ వైద్యశాల నిర్మితం కానుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈవైద్యశాలలో ఆయుర్వేద, యునానీ, హోమియో విభాగాలు ఉంటాయని, పంచకర్మ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా ఆయుష్ వైద్య సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ శాఖలో సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ భీమనాథ్, భ్రమరాంబలతో పాటు కార్యాలయ సూపరిండెంట్ కోటేశ్వరమ్మ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సంతనూతలపాడు హైస్కూల్ ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛ రథమును ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ ప్రారంభించారు. గృహస్తులు తమ గృహాల్లో పనికిరాని వస్తువులు ఈ వాహనంలో ఇస్తే నిత్యవసర వస్తువులను దానికి తగ్గట్టుగా ఉచితంగా ఇస్తారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటు పడాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఈ కార్యక్రమమును పర్యవేక్షించారు. అనంతరం సంతనూతలపాడులోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్ప రాజు శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జి మార్పుడి జనార్ధన్, ఎంపీపీ బుడంగుంట విజయ, సర్పంచ్ దర్శి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకలో టిడిపి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పామూరు పట్టణానికి చెందిన టీడీపీ యువనేత,జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు, కనిగిరి నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు పందిటి హరీష్ నూతన గృహప్రవేశం వేడుకల సందర్భంగా శనివారం మండలానికి చెందిన మండల టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, యువనేత బోయిన రాయుడు పాల్గొని పందిటి హరీష్‌కు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

## మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రపై నిర్లక్ష్యం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజన్ 2047 లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు స్థానిక నాయకుల సమన్వయంతో మండలంలో నిర్వహించవలసిన అధికారులు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం నామమాత్రంగా నిర్వహించడం పట్ల అధికారులకు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వాహణపై ఇస్తున్న ప్రాధాన్యత అర్ధమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు గ్రామాలలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రపై ప్రజలకు అవగాహన కల్పించాడం పరిశుభ్రత అంటువ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు చెత్తసేకరణ చెత్తసంపద కేంద్రాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి విస్తృత ప్రచారం నిర్వహిస్తుంటే స్థానిక అధికారులు మాత్రం ఇవేమీ మాకు పట్టవంటూ కేవలం కొందరు అధికారులు నామమాత్రంగా స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించడం చూస్తుంటే ప్రభుత్వ కార్యక్రమాలపై నిర్లక్ష్యం వ్యవహరించడం గమనార్హం. అంతేకాకుండా గతంలో కూడా పలు పర్యాయాలు స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించక పోవడం అధికారుల నిర్లక్ష్యం అర్ధమవుతుంది.


## విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎక్స్పోజర్ విజిట్




కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థిని విద్యార్థులు తమ లక్ష్యాల్ని నిర్దేశించుకునేందుకు ఎక్స్పోజర్ విజిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కంచర్లపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చింతా విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం పీఎంశ్రీ లో భాగంగా కనిగిరిలోని ఏబీఆర్ ఇంజనీరింగ్ కాలేజీకి కంచర్ల వారి పల్లి ఉన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో ఎక్స్పోర్ట్ విజిట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ స్థాయిని పెంపొందించేందుకు పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందేందుకు ఈ ఎక్స్పోజింగ్ విజిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా యువనేత పందిటి హరీష్ నూతన గృహప్రవేశం

### హరీష్‌ను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలో యువ నాయకత్వానికి చిరునామాగా నిలిచిన పందిటి హరీష్ నూతన గృహప్రవేశం వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పందిటి హరీష్ సామాజిక, రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. వ్యాపార వర్గాల సమస్యల పరిష్కారం, యువతకు దిశానిర్దేశం, సేవా కార్యక్రమాల్లో ఆయన ముందుంటూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గృహాన్ని పరిశీలించి పందిటి హరీష్‌ను అభినందించారు. హరీష్ వంటి యువ నాయకులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని అన్నారు.ఈ సందర్భంగా హరీష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, షేక్. గౌస్ బాషా, మార్నేని రామకృష్ణ, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, గోస్ట్ రామారావు, గుంటుపల్లి దశరథ రాములు, బోయిళ్ళ నారాయణరెడ్డి, షేక్. హాజీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత కనిగిరిగా తయారు చేద్దాం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర







కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజలు తమ గృహాలను ఏవిధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటారో పరిసరాలను కూడా అదే విధంగా ఉంచాలని ఒంగోలు పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర ,స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చీపురు పట్టి ఊడ్చి శుభ్రం చేసి ప్రజలను ఉత్సాహ పరిచారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుండి వచ్చి పల్నాడు జిల్లా వినుకొండలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్నారంటే కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారో ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. కనిగిరి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ప్రకృతితో వికృతి చేష్టలు చేయకూడదని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. గతంలో ప్రకృతి కోపానికి కరోనా ,సునామి వంటి విపత్తులు సంభవించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, యువత అధ్యక్షులు అచ్చాల రవి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, నాయకులు రోషన్ సంధాని, గోనా ప్రతాప్, నీలిశెట్టి అంజినాయుడు, షరీఫ్, రహిమాన్, బుల్లా బాలబాబు, పెన్నా వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసులు రెడ్డి, పాతూరు నాగ, వాజిదా, కరణం అరుణ, పార్వతి, తులసి తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు



**23 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేత**

**ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వెల్లడి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 23 నుంచి మార్చి 24 వరకు ప్రతీ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం12 గంటల వరకు నిర్వహించు ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు తెలియచేశారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 79 కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరుగుతాయని, పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమయంతో పటిష్టమైన ఏర్పాట్లుచేసామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటాయని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలు దాటితే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోరని, కావున దయ చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది కూడా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేశారు.

# పంచాయతీల విస్తృత తనిఖీలు

**టాక్స్ కలెక్షన్‌పై సమీక్ష – స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాల పరిశీలన**



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీల లో ఎంపీడీవో రవికుమార్ విస్తృతంగా పర్యటించి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఉప్పుగుండూరు గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై బిల్ కలెక్టర్లతో సమావేశమై లక్ష్య సాధనపై దృష్టి సారించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లు గ్రామాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని పారిశుధ్య పనులను పరిశీలించి చెత్త సేకరణ, కాలువల శుభ్రత, రహదారుల పరిశుభ్రతపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. చేకూరుపాడు గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యాలయం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, గ్రామంలో ఇటీవల వేసిన గ్రావెల్ రోడ్లు, స్మశానాల అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.



## చకచకా వెలిగొండ పనులు

**మొదటి పేజీ తరువాయి** సూచనలు జారీ అయ్యాయి. సొరంగ తవ్వకాలు, ఫీడర్ కెనాల్ పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై ఇంజినీరింగ్ అధికారులు విస్తృతంగా పరిశీలన చేస్తు న్నారు. సీఎం పర్యటన సందర్భంగా ప్రాజెక్ట్ పనుల ప్రస్తుత స్థితి గతులను వివరించేలా సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నారు. భద్రతా చర్యలు, సాంకేతిక ప్రదర్శ నలు, ప్రగతి నివేదికల ప్రదర్శన వంటి ఏర్పాట్లు జరుగుతు న్నాయి. వెలుగొండ ప్రాజెక్ట్ ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి కీలకంగా మారనున్న నేపథ్యంలో పనులు వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా యంత్రాంగం కృషి చేస్తోంది. సీఎం పర్యటనతో పనులకు మరింత ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.



# పరిశుభ్రతే లక్ష్యంగా ముందుకు సాగాలి: జెసి శ్రీనివాసులు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



పట్టణాల్లో పరిశుభ్రత లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మార్కాపురం పట్టణంలోని కళాశాల రోడ్డులో శనివారం స్వచ్చాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని దాన్ని ప్రజల సహకారంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా కాలం చెల్లిన ఎలక్ట్రానిక్ వస్తువుల అనర్థాలను తెలుసుకోవాలన్నారు. వీటిని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రానికి తెచ్చి ఇవ్వాలని కోరారు. వీటికి సైతం కొంత నగదు చెల్లించడం జరుగుతుంది అన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టారని దానికి అనుగుణంగా అందరు పని చేయాలని సూచించారు. ముఖ్యంగా శుభ్రతకు ప్రాధనత ఇచ్చి కలుషితం లేని నగరా లు, పట్టణాలుగా తయారు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ డీవీఎస్. నారాయణరావు, ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నేడు రెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో - ఈదర, పూరిమెట్ల, 10వ తరగతి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల వైద్య బృందం పాల్గొన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ అప్పల రాజు, హెల్త్ విసిటర్ అంజమ్మ, హెల్త్ సూపర్ విసర్ నాగ మోహన్, ఎంపీ హెచ్ ఎ సుభాని పాల్గొన్నారు. విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత (అనీమియా) లక్షణాల పరిశీలన, చూపు లోపాల గుర్తింపు, పరీక్షల ముందు మానసిక ఒత్తిడి నివారణపై అవగాహన, పోషకాహారంపై సూచనలు తెలియజేశారు.

## మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: మన మాతృ భాష మన భావాలను సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రతిబింబించే అమూల్యమైన తెలుగు సంపద తెలుగు భాషా ప్రపంచంలో అత్యంత మధురమైన భాషల్లో ఒకటి అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాష ప్రపంచంలోనే ప్రాచీనమైన, సమృద్ధమైన భాషలలో ఒకటని, మధురమైన ఉచ్చారణ, విస్తృతమైన సాహిత్య సంపదతో తెలుగు గొప్ప స్థానాన్ని సంపాదించుకుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. మన మాతృభాషను ప్రేమించి, గౌరవించి, భావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ లక్ష్మి సూచించారు.

## కారంచేడులో పదో తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు: కలెక్టర్

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని వై ఎన్ ప్రభుత్వ పాఠశాల నందు ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటించారు . మార్చి 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు వై ఎన్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలకు పదవ తరగతి పరీక్షా కేంద్రం మంజూరవడంతో తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వై ఎన్ ప్రభుత్వ పాఠశాల పున ప్రారంభం అనంతరం ఈ ఏడాది పదవ పరీక్ష కేంద్రం మంజూరు కావడంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రకాశం జిల్లా కవులకు ఘన సత్కారం



ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభల ఘనంగా జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ జానపద కళల అకాడమీ మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ సారధ్యంలో జరిగిన ఈ సభలకు ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరయ్యారు. అంతర్జా తీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన కవులకు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఒంగోలుకు చెందిన ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్‌ను ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక సంఘం అధ్యక్షురాలు, నాటక అకాడమీ అధ్యక్షులు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘం అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని, తెలుగు సంస్కృత అకాడమీ అధ్యక్షులు ఆర్డీ విల్సన్, కవులు సాహిత్యవేత్తలు, రచయితలు, అభిమానులు పాల్గొన్నారు.

## వొకేషనల్ విద్యతో భవిష్యత్తుకు బాట



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పొతకమూరు జడ్‌పి పాఠశాలలో తొమ్మిది, పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్.ఎమ్ జి.చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. అందులో భాగంగా దర్శిలోని పొదిలి రోడ్డులో ఉన్న 1.5 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన ఎస్.కె.జె హైడల్ పవర్ ప్లాంట్, 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సందర్శించి, కరెంట్ ఉత్పత్తి, స్టోరేషన్, ప్రవాహం గూర్చి విలువైన సమాచారం తెలుసుకున్నారు. అలానే 'మోర్ సూపర్ మార్కెట్'ను సందర్శించి స్టాల్స్ లోని ప్రొడక్ట్స్, వాటి వెల, డిస్కౌంట్స్, విక్ర యించే విధానం, బిల్లింగ్ ప్రాసెస్, కస్టమర్‌ను రిసీవ్ చేసుకునే విధానం తెలుసుకున్నారు. వొకేషనల్ ట్రైనర్స్ ఎమ్.గోవర్ధన్, ఖాదర్ బాషా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## బీసీ సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి





పామూరు, మేజర్‌న్యూస్: పోరాటయోధుడు, ప్రజా ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యాదవ జాతి ముద్దుబిడ్డ బోడె రామచంద్ర యాదవ్ సారథ్యంలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో బీసీల సింహగర్జన భారీ బహిరంగ సభ జరగనుందని నక్కా దినేష్ యాదవ్, రవి యాదవ్ తెలిపారు. ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటలకు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, విజయవాడ- గుంటూరు హైవే పక్కన జరుగుతుందని ప్రతి గ్రామం నుండి యాదవ సోదరి, సోదరులు ఎస్‌సీ, ఎస్‌టి, బీసీ, మైనారిటీ, పేద ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నెల్లూరు రోడ్డులో అదనంగా చేపడుతున్న సిమెంట్ రోడ్డు విస్తరణ పనులను కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటికే సిమెంట్ రోడ్ ఉన్న ఈ రోడ్డుపై పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా స్థానికులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యక్షంగా రోడ్డు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతపై పూర్తి దృష్టి పెట్టి వేగవంతంగా నిర్మాణం పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, ఉప్పలపాటి హరిబాబు, కొండిశెట్టి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వలపర్ల వాసి రవికాంత్‌కు డాక్టరేట్

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలం లోని వలపర్ల గ్రామానికి చెందిన ఇంటూరి రవికాంత్ మచిలీపట్నం లోని పి .బి సిద్దార్ధ కళాశాల లో చేసిన పరిశోధన ల కు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రవికాంత్ రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ ఏం.డేవిడ్ రాజు పర్యవేక్షణ లో సిస్టిక్ ఫైబ్రోసిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ మరియు డయాబెటిస్ కు సంబంధించి రసాయన శాస్త్రం లో చేసిన బయో ఎనలిటికల్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ అఫ్ న్యూలి సెలెక్టెడ్ కెమికల్ ఎంటైటిస్ బై లిక్విడ్ క్రోమెటోగ్రఫి కపుల్డ్ విత్ టాండమ్ మాస్ స్పెక్ట్రోమెట్రీ అనే పరిశోధనకు గాను కృష్ణ యూనివర్సిటీ మచిలీపట్నం వారు గౌరవ డాక్టరేటు ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రవికాంత్ ను వలపర్ల కు చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.



## పంటల నమోదుకు 25 వరకు గడువు పొడిగింపు

మార్టూరు, మేజర్‌న్యూస్: పంటల నమోదుకు ఫిబ్రవరి 25వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయనిర్మల తెలిపారు. మండలంలోని కోనంకి, కోలలపూడి, బొల్లాపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న పంటల నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించిన ఆమె స్థానిక రైతులతో మాట్లాడారు. వచ్చేవారం నుండి జిల్లాలో శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలు 5875 రూపాయలకు మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. రైతులు రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ద్వారా యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ పొందాలని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రైతులకు అందవలసిన సంక్షేమ పథకాలు అన్నింటికీ ఈ నెంబర్ తప్పనిసరి అని వివరాల కొరకు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏ.డీ.ఏ, కె.ఐ. సుదర్శన రాజు ఏ ఈ ఓ లు రాధాకృష్ణ, మౌలాలి రైతు సేవా కేంద్రాల సిబ్బంది ప్రకృతి సేద్యపు సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.



## ఎస్సై శివరామకృష్ణకు పలువురి పరామర్శ

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఎడ్లపాడు మండల సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న తాళ్లూరి శివరామకృష్ణ తండ్రి హనుమంతరావు (65) అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మరణించారు. శివరామకృష్ణ స్వగ్రామం మండల కేంద్రమైన బల్లికురవ. సమాచారం అందుకున్న పలువురు ప్రముఖులు, తెదేపా నేతలు, అధికార యంత్రాంగం శనివారం హనుమంతరావు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో చిలకలూరిపేట సీఐ సుబ్బారాయుడు, రూరల్ ఎస్సై అనిల్ కుమార్, నాదెండ్ల ఎస్ఐ వెంకటేశ్వర్లు,నెల్లూరు జిల్లాకు చెందిన ఎస్సై మాల్యాద్రి, బల్లికురవ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు,కిమ్స్ వైద్య శిబిరాల సమన్వయకర్త తాళ్లూరి రామాంజనేయులు, తదితరులు శివరామకృష్ణను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని ఆర్.ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్‌లో గల 11kv పెరల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు. ఆదివారం 11కెవి పెరల్ ఫీడర్‌లో ఉన్న అనగా ఆర్.ఎల్.పురం పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, విద్యుత్ శాఖ, చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.





# ప్రభుత్వాసుపత్రులు ప్రజారోగ్య దేవాలయాలు

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వాసుపత్రులు ప్రజారోగ్య దేవాలయాలని, ఇక్కడికి వచ్చే ప్రతి రోగి భరోసాతో వచ్చి నమ్మకంతో వెళ్లేలా ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన ప్రభుత్వాసుపత్రులు దేవాలయాలతో సమానం అన్నారు. అక్కడ పరిశుభ్రత, క్రమశిక్షణ, సేవాభావం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. రూ.2 కోట్ల వ్యయంతో నూతన భవనం నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. రూ.11 లక్షలతో ఆసుపత్రి భవనం మరమ్మతులు చేపట్టామని, రూ.10 లక్షలతో ఆసుపత్రి ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆసు పత్రి ఆవరణలో రూ.38 లక్షలతో పోస్టుమార్టం భవన నిర్మాణం, రూ.29 లక్షలతో ఆయుష్ (ఆయుర్వేద) డిస్పెన్సరీ నూతన భవనం నిర్మాణ పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం మార్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ పరిశుభ్రత, సాంకేతికత, బాధ్యతాయుత సేవలతోనే ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలవని చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అధికారులు నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. బయోమెడికల్ వ్యర్థాల సెగ్రిగేషన్, సేకరణ, నిల్వ, తరలింపు విధానాలపై పారిశుద్ధ్య కార్మికులతో ఆయన చర్చించారు. అనంతరం ఆసుపత్రిలో అమలవుతున్న బయోమెడికల్ వ్యర్థాల బార్కోడ్ ఆధారిత ట్రాకింగ్ వ్యవస్థను పరిశీలించారు. మార్టూరు పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ నిమిత్తం నూతన రిక్షాలు, డస్ట్ బిన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గార్గేయ, వైద్యులు అశోక్ రెడ్డి, సిద్ధార్థ, కిషోర్, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ ఫరూక్, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నాయకులు ఆదినారాయణ, జనార్దన్, రజాక్, జంపని శ్రీనివాసరావు, శివనాగేశ్వరరావు, శివరాత్రి శ్రీను, గొట్టిపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

# ఒంగోలును చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దాలి

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రలో చీపురుపట్టి చెత్త ఊడ్చిన ఎమ్మెల్యే దామచర్ల, జెసి






ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరాన్ని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పిలుపునిచ్చారు. స్వచ్ఛఆంధ్ర-స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక 24వ డివిజన్ పివిఆర్ బాలుర పాఠశాల పరిసరాల్లో ఒంగోలు కార్పొరేషన్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా చీపురుపట్టి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలును జీరో- చెత్తరహిత కార్పొరేషన్‌గా రూపొందించేందుకు ప్రజ అందరి సహకారం అవసరమని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడో శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా పాటిస్తూ, పరిశుభ్రత, ప్రజారోగ్యం, ప్రజాభాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అమలు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమ నేపథ్యం రాష్ట్రంలో శానిటేషన్ రంగంలో సాధించిన ప్రగతిని మరింత బలోపేతం చేస్తూ, మిగిలి ఉన్న లోపాలను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 2026 నెలకు జీరో-చెత్త రహిత కార్పొరేషన్ అనే అంశాన్ని నిర్ణయించడం జరిగిందని వివరించారు. 100శాతం ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరిగేలాగా తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, హానికరమైన వ్యర్థాలు కచ్చితంగా ఇంటి నుంచి వేరు చేసేలాగా చర్యలు తీసుకోవాలి కోరారు. జీరో- వేస్ట్ జీవనశైలిపై పాఠశాల, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రజలు రోడ్లపైన, కమర్షియల్ ఏరియాలో చెత్త వేసే చర్యలను నిరోధించాలని, వీటిఉల్లంఘనలకు జరిమానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసి కల్పనాకుమారి, మేయంగ్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పివిఆర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవుళ్లతో ఆటలాడొద్దు జగన్‌రెడ్డి!!

**ఈసారి ఆ 11 సీట్లు కూడా రావు**

**వైసిపి హయాంలో 300 ఆలయాలకు పైగా దాడులు**

**ఎన్నికల ప్రచారంలో శ్రీవారి లడ్డూ పంచింది మీరు కాదా**

**హిందూ సంస్కృతిని అవమానించడం మానుకో..**

**కల్తీనెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీయడంపై ఆగ్రహం**

**ఇప్పటికైనా తిరుమలకు వెళ్లి లెంపలేసుకుని క్షమాపణ కోరుకో..**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: జగన్మోహన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి, భయం లేవు. గడిచిన 5 ఏళ్లలో జగన్‌రెడ్డి.. హిందూ మతం, సంస్కృతిపై విషం కక్కాడు. 300లకు పైగా ఆలయాలపై దాడులు జరిగాయి. రామ తీర్థంలో శ్రీరాముల వారి విగ్రహం తల వేరు చేశారు. అంతర్వేదిలో స్వామివారి రథాన్ని తగలబెట్టారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమలను రాజకీయాలకు వాడుకున్న దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. వెంకటేశ్వరస్వామిని దర్శించడానికి వెళ్ళినప్పుడు డిక్లరేషన్‌పై సంతకం చేయమంటే చేయరు. మాడవీధుల్లో చెప్పులేసుకుని తిరిగారు. గత ఎన్నికల ప్రచారంలో శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ఓటర్లకు పంచిపెట్టారు. వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీస్తే హిందువుల మనసులు ఎంతో గాయపడ్డాయి. చివరకు వీఐపీ బ్రేక్, సేవా టికెట్లు, ప్రసాదాలు అమ్ముకున్న దుర్మార్గులు వాళ్లు. అన్య మతస్తులను కూడా ఉద్యోగాల్లో చేర్పించిన ఘనత వైసిపి ప్రభుత్వానిది.



అన్నింటికీ మించి కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం పరమ దుర్మార్గం. దర్యాప్తులో వైసిపి నేతల ప్రమేయం తేలినా, ఇప్పటికీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా చెప్పులు వేసుకుని దేవుడు పటాలు పట్టుకున్నారు. స్వామివారికి దంపతులు వెళ్లి పట్టు వస్త్రాలు సమర్పించే ఆచారాన్ని పాటించకుండా, జగన్ ఒక్కడే వెళ్లడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మించి పోయింది లేదు. జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని, తిరుమల వెళ్లి లెంపలేసుకుని క్షమాపణ కోరాలి. లేకపోతే ఈసారి ఆ 11 సీట్లు కూడా మిగలవని గుర్తుంచుకోండి అన్నారు. కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం. గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు జగన్మోహన్ రెడ్డి కనీసం అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చూశాం. మా యువ నాయకుడు లోకేష్ గారు చూడండి.. మా కుటుంబాలతో ఎంత ఆత్మీయంగా ఉంటున్నాడో! ఎంత బాగా మాట్లాడుతున్నాడో! గతంలో జగన్ దగ్గరికి ఎమ్మెల్యేలు వెళితే ఎంత తెచ్చావు అని అడిగేవారు. ఇప్పుడు మేం వెళితే ఏ అభివృద్ధికి, ఎంత నిధులు కావాలి అని అడిగిమరీ ఇస్తున్నారు. మీడియా సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు వారధులుగా నిలవాలి

## జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో ఎనిమిది మందికి పదోన్నతులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వారధులుగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శనివారం టి.నాయుడుపాలెంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో గ్రేడ్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పనిచేస్తూ గ్రేడ్-1 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌గా పదోన్నతి పొందిన 8 మందికి పదోన్నతా ఉత్తర్వులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పదోన్నతి పొందిన వారందరికీ అభినందనలు తెలుపుతూ వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. మంత్రి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని కీలక సూచనలు చేశారు. పదోన్నతి పొందిన అధికారులు డి.దుర్గాలక్ష్మి (ఒంగోలు), కె.శ్రీలత (ఒంగోలు), కె.స్వప్నలత (ఒంగోలు), ఎన్. అరుణ కుమారి (కొత్తపట్నం), బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు సి.హెచ్.



శ్రీనివాసులు (గుడ్లూరు), ఎన్.ప్రభుదాస్ (బి.నిడమనూరు), జె.సుమన్‌శాస్త్రి (కేవీపల్లి), ఎం.హరిబాబు (పొదిలి)లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్, ఏఎస్‌డబ్ల్యూవో కందుకూరు లింగయ్య, ప్రకాశం జిల్లా హెచ్‌డబ్ల్యూవో అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ డి.అంకబాబు, ఆఫీస్ సూపరింటెంట్ మాల్యాద్రి, సీనియర్ అసిస్టెంట్ మాలకొండయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చెమ్మగిల్లిన మంత్రి కళ్లు

## చెక్కుల పంపిణీలో లబ్ధిదారు కన్నీటి కృతజ్ఞతలు

## భావోద్వేగానికి గురైన మంత్రి డాక్టర్ స్వామి





టంగుటూరు, మేజర్‌న్యూస్: అనారోగ్య కారణాల వల్ల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్వామి తెలిపారు. శనివారం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా చితికిపోకూడదని, ప్రభుత్వం వారికి ఆర్థికంగా అండగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలో 58 మందికి 31.53 లక్షల చెక్కులు ఇచ్చామని, ఇప్పటి వరకు 1524 మందికి 12 కోట్ల మేర అందజేసినట్లు చెప్పారు. చెక్కులు పంపిణీ సమయంలో కొండేపికి చెందిన బాసకరుని శేషమ్మ కన్నీరుమున్నీరయ్యారు. తన భర్త సుబ్బారావు అయిదు నెలల క్రితం వైద్యం పొందుతూ మరణించాడని, అప్పటి నుంచి తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నామని, మీ సహకారంతో సీఎం సహాయనిధి రావడం కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని ఆమె చెప్పటంతో మంత్రి కళ్లు చెమ్మగిల్లాయి.

# పరిసరాల శుభ్రత కోసం సమయం కేటాయించండి

రేపల్లె, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ కొంత సమయం కేటాయించాలని ఆర్డీవో ఎన్ రామలక్ష్మి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు




అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల కోసం స్వచ్ఛందంగా శ్రమదానం చేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ తోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని అందించడం ప్రథమ కర్తవ్యం అన్నారు. మనమందరం కూడా ఈ ప్రతిజ్ఞకు కట్టుబడి, మన కార్యాలయాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర నిర్మాణంలో భాగస్వాములం అవుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, మున్సిపల్ ఛైర్మన్ కట్ట మంగ,తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, విద్యార్థులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్ఎన్ఎల్ సేవలు వినియోగించుకోవాలి: సిఐ సుబ్బారావు

చీరాల, మేజర్‌న్యూస్: భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి ఎస్ ఎన్ ఎల్) అందిస్తున్న మెరుగైన 4జి మరియు ఫైబర్ నెట్ సేవలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని చీరాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సుబ్బారావు కోరారు.తాను మొదటినుంచి బి ఎస్ ఎన్ ఎల్ సిమ్‌ను ఉపయోగిస్తున్నానని, సంస్థ సేవలు విశ్వసనీయంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బి ఎస్ ఎన్ ఎల్ ప్రతినిధులు కె.వి. యతీంద్రనాధ్ (జె.ఈ), బి. విజయ్ శేఖర్ బాబు (ఓ.ఎస్) సి.ఐ ని కలిసి బి ఎస్ ఎన్ ఎల్ సిమ్ కార్డు అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలందరూ బి ఎస్ ఎన్ ఎల్ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## సమానత్వ సమాజ సాధన కోసం మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

దర్శి, మేజర్‌న్యూస్: దోపిడీ రహిత సమానత్వ సమాజం సాధన కోసం మార్క్సిస్టు సిద్ధాంతాన్ని, సమాజ పరిణామాలను మరింత లోతుగా అధ్యయనం చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్లో శనివారం రెడ్ బుక్ డేసందర్భంగా చదువుదాం, సమాజాన్ని మార్చుదాం అనే క్యాప్షన్‌తో సిపియం దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా లెనిన్ వ్రాసిన సామ్రాజ్యవాదం అనే గ్రంథం మీద దరిశి సుందరయ్య భవనంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థ బలంగా ఉన్నంతకాలం సామ్రాజ్యవాద దేశాలు ప్రజలకు సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు అమలుచేశాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం సీనియర్ నాయకులు బోడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు. సిపిఎం నాయకులు కేవీ పిచ్చయ్య, గోగు వెంకయ్య, పంటా ఏడుకొండలు, చిరుపల్లి అంజయ్య, ఉప్పు నారాయణ, ఎం.యలమందరెడ్డి, టి.లక్ష్మి, జి.జాన్, కుందుర్తి అనిల్, తిరుపతమ్మ, సుశీలా పాల్గొన్నారు.

## గంగడిపాలెం పంచాయితీలో నిలిచిపోయిన ఇళ్ల పట్టాల పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి పేదవానికి అండగా నిలబడేది కూటమి ప్రభుత్వమేనని గంగడి పాలెం మాజీ సర్పంచ్ చిప్పల పార్థసారథి అన్నారు. శనివారం మండల పరిధిలోని గంగడిపాలెం పంచాయితీ జొన్నవారిపాలెం గ్రామంలో 2009 వ సంవత్సరం నుండి పెండింగులో ఉన్న ఇళ్ళ స్థలాల పట్టాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఆయన సోదరులు శివప్రసాద్ సహకారంతో తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచనలతో 71మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ పేదవాడు ఇబ్బందులు పడకూడదని నిరంతరం పేదల అభ్యున్నతి కొరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నారని నియోజకవర్గాన్ని భారతదేశంలోని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో నిత్యం కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధికి అడ్రస్ గా రేపల్లె నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నారని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ప్రధాన రహదారులు నూతనంగా నిర్మించి వాహనదారులకు ఎంతో తోడ్పాటు అందించారని తెలిపారు.



నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య ఉన్న మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ వెంటనే స్పందించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ 19 నెలల కాలంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న సుమారు 5000 మంది బాధితులకు 13 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఘనత కూడా మంత్రి అనగాని కే దక్కింది అన్నారు.ఈ కార్యక్రమంలో గంగడిపాలెం పంచాయితీ మత్స్యకార సొసైటీ. ప్రెసిడెంట్ నాయుడు శివరామకృష్ణ ,నీటి సంఘాల వైఎస్ చైర్మన్ జిన్నా నరసయ్య, మోలగుంట వి ఆర్ ఓ వీరయ్యా, గంగడిపాలెం వి ఆర్ ఓ మస్తాన్ వీఆర్‌ఏ గోపి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ: యార్లగడ్డ గోపి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్రంలోని అనంతపురం, విజయనగరం,గుంటూరు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై బిజెపి కార్యకర్తలు చేసిన దాడులు అప్రజా స్వామికమని ఇటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ యార్లగడ్డ గోపి పేర్కొన్నారు.శనివారం వేమూరులో విలేకరు లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాల యాలపై బీజేపీ నాయకులు చేసిన దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చ అని అన్నారు.అధికార అహంకారంతో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం బీజేపీ నాయకులు చేస్తున్నారు.అని ఆరోపించారు.భారత జాతి ప్రయోజనాలను కాపాడమంటే పార్టీ ఆఫీసుల మీద దాడులా అని ప్రశ్నించారు.మోడీ దేశాన్ని అమ్ముతున్నారని విమర్శిస్తే దేశద్రోహమా? మోదీని ప్రశ్నిస్తే



దేశాన్ని ప్రశ్నించినట్లా అని నిలదీశారు. రైతులు గిట్టు బాటు ధరలు కోరుతున్నా పట్టించుకోకపోవడం,ఉద్యోగాల హామీలు నెరవే ర్చకపోవడం,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం వంటి అంశాలపై ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అనంతపురం,విజయనగరం, గుంటూరు జిల్లాల్లో పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై దాడులు, బెదిరింపులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్న మని,ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని యార్లగడ్డ గోపి స్పష్టం చేశారు.

## అమ్మ భాషలను పరిరక్షించుకుందాం

బాపట్ల, మేజర్‌న్యూస్: మాతృభాషల పరిరక్షణతోటే జాతుల మనుగడ సాధ్యం అవుతుంది అని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబా అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఫోరం కార్యదర్శి పి సి సాయిబాబు మాట్లా ఓడుతూ భాషా వైవిధ్యం వల్లే ప్రపంచం పురోగమిస్తుంది. భాషా నియంతృత్వాన్ని ప్రతిఘటించాలి. మన దేశంలో 19 వేల భాషలు ఉన్నాయి. వీటిలో చాల వరకు అంతరించి



పోయే దశలో ఉన్నాయి. తెలుగు భాషకు కూడ ఆ దుస్థితి పట్టక ముందే, తెలుగు వాళ్ళంతా మేల్కొనాలి. ఉప ఖజానా అధికారి ఏ, పరిశుద్ధరావు,ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయి బాబు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వంగర శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏబిఆర్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

రేపల్లె, మేజర్‌న్యూస్: మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆలోచనా విధానం వ్యక్తిత్వ వికాసానికి పునాది అని తెలుగు శాఖ అధిపతి ఎమ్ భీమయ్య అన్నారు. శనివారం స్థానిక శ్రీ ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి తమల నడవడికను కొనసాగించాలని కోరారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు మాతృభాష ప్రాధాన్యంపై, దైనందిన జీవితంలో మాతృభాష పాత్రపై ప్రసంగాలు చేసి, తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా అచ్చ తెలుగులో ఒక్క నిమిషం ప్రసంగించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యూ.ఏ.సీ కోఆర్డినేటర్ డా. ఎం. నరసయ్య, చరిత్ర విభాగాధిపతి డా. ఎం. దాసు, రసాయన శాస్త్ర సీనియర్ అధ్యాపకులు డా. వి. వి. రవీంద్ర, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డి. సంపూర్ణరావు, ఇంగ్లీషు అధ్యాపకులు కె. బాలగురవయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏబీఆర్ కళాశాలలో జీరో లిట్టర్ గవర్నెన్స్

రేపల్లె, మేజర్‌న్యూస్: పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఎస్ ఏ ఎస్ ఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం దాసు సూచించారు శనివారం స్థానిక ఏబీఆర్ కళాశాలలో జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, ఎన్ సీ సి, రెడ్ క్రాస్ వాలంటీర్లు సంయుక్తంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కళాశాల పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో వర్గీకరించి వేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం కార్యక్రమానికి ముందుగా విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను స్వీకరించి స్వచ్ఛతకు తమ కట్టుబాటును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎం. నరసయ్య, ఎన్‌సీసీ ఏఎన్ఓ కె. బాలగురవయ్య, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డా. ఎం. బుజ్జిబాబు, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆక్రమణదారులపై కఠిన చర్యలు: తహసీల్దార్

బాపట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మరుప్రోలువారిపాలెం గ్రామంలోని విలువైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. గత కొంతకాలంగా సాగుతున్న భూవివాదానికి తెరదించుతూ తాసిల్దార్ ఎస్.కె. శాలిమా కీలక ఉత్తర్వులు ఇచ్చారు. మరుప్రోలువారిపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెం. 234/5 లో ఉన్న 0.12 సెంట్ల భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్కార్ పోరంబోకు (డొంక) గా నమోదై ఉంది.గతంలో ఈ భూమిపై కొందరు కోర్టును ఆశ్రయించగా, హైకోర్టు చట్టబద్ధమైన ప్రక్రియ(Due Process) అనుసరించి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీనిపై సమగ్ర విచారణ జరిపిన తహశీల్దార్, ఆక్రమణదారులు చూపుతున్న డి-ఫామ్ పట్టాలు, లీజు అగ్రిమెంట్లు చెల్లుబాటు కావని, రికార్డుల్లో ఎక్కడా పట్టా మంజూరైనట్లు ఆధారాలు లేవని తేల్చిచెప్పారు. తహశీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని, ఎవరైనా తిరిగి ఆక్రమణలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. బాపట్ల మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఈ భూమిని అధికారికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఆడపిల్లలు మన ఆస్తి: సివిల్ జడ్జి పవన్‌కుమార్



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆడపిల్లలు భారం అనుకునే ఆలోచన తీరును తల్లిదండ్రులు మార్చుకోవాలని తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో న్యాయ సేవా అధికార సంస్థ శ్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన బాలికల సంరక్షణ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సివిల్ జడ్జ్ పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికలు అనేక రకాలుగా వేధింపులకు గురవుతున్నారు అన్నారు. ఆన్లైన్లో సైతం వేధింపులు వేధింపులకు గురవుతున్నారన్నారు చట్టాల గురించి కేవలం బాలికలకే కాకుండా బాలురకు సైతం అవగాహన నిర్వహించాలని అన్నారు ప్రధానంగా ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించి పర్యావసారాల గురించి చెప్పాలన్నారు బాలికల భద్రత కేవలం తల్లిదండ్రులకే కాక ప్రభుత్వాలు బాధ్యత వహించాలని అన్నారు. బాలికలు లేకుంటే సమాజ మనుగడ అసాధ్యమన్నారు బాలికలకు విద్యను అందించడం జాతీయ సాధికారత వైపు నడిపించడమే అవుతుందన్నారు. బాలి కల సంరక్షణ కోసం ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు కలసికట్టుగా పనిచేయాలన్నారు. నీరు లేకుండా ప్రపంచ బను కూడా అసాధ్యమే అలాగే బాలికలు లేకుంటే సమాజం మనుకూడా అసాధ్యమన్నారు. సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళలు రాణిస్తున్నారు. చట్టాలను కఠినంగా అమలు చేస్తే బాధితులు స్వేచ్ఛగా ధైర్యంగా ఫిర్యాదు చేసే పరిస్థితి ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహారావు, ఎంఈఓ జ్యోతి, ఏపీఎం రాము, ఎస్ ఐ కోటేశ్వరరావు, వైద్యాధికారి కావ్య తేజ, సూపర్వైజర్లు సునీత, శకుంతల, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద స్వర్ణాంధ్ర పై అవగాహన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతినెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమం నిజాంపట్నంలోని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మన భావితరాల భవిష్యత్తు కొరకు మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుదాం. మీ ఇంటి నుండి వచ్చిన చెత్తను రోడ్లపై పారేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. మన ప్రాంతాలను స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా మనమంతా కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పంలో కట్టుబడి ఉందం అన్నారు. మరియు ర్యాలీగా బయలుదేరి మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు కుమారస్వామి, శివకుమార్, ఏపిఎం మస్తాన్ రావు, పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ, ఎంసీ నాగరాజు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గవర్నమెంట్ హాస్పటల్‌లో...

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల గవర్నమెంట్ హాస్పిటల్ నందు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తన కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ కే సిద్ధార్థ్ ఆధ్వర్యంలో హాస్పటల్ పరిసర ప్రాంతాలు ను సిబ్బందితో కలిసి పరిశుభ్ర చేశారు. హాస్పటల్ ప్రాంగణంలో ఉన్న గార్డెను, హాస్పటల్ పరిసర ప్రాంతాలు వార్డులు పేషెంట్లు ఉండే గదులు ను శుభ్రం చేసి హాస్పటల్ కి వచ్చే వారందరూ కూడాను హాస్పటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీనికి అందరూ సహకరించాలని పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల సూపర్నెంటెడ్ సిద్ధార్థ కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కె సిద్ధార్థ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మిర్చి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం కావూరివారి పాలెం పంచాయతీలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మిర్చి పంట పొలాలను శనివారం పరిశీలించారు. పంటలలో ఏర్పడే వివిధ రకాల తెగుళ్లు, పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉపయోగించాల్సిన మందులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా చర్చించి, పంటల పరిస్థితిని పరిశీలిస్తూ, సమయానికి మందులు వాడితే దిగుబడులు పెరుగుతాయని సూచించారు. ముఖ్యంగా మిర్చి పంటలో వచ్చే వైరస్ వ్యాధులు, చీడపీడల నివారణకు శాస్త్రీయ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మురళీధర్ నాయక్, లక్ష్మీ మాధురి, చీరాల వైఎస్ఆర్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పాల్గొన్నారు. అలాగే కావూరివారి పాలెం ప్రాంత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర'



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర గ్రామసభను బేస్తవారిపేట ఎంపీడీవో ఏవి రంగనాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగనాయకులు మాట్లాడుతూ జీరో లిట్టర్ గవర్నెన్స్ ఈనెల థీమ్‌గా నిర్ణయించినందున చెత్త రహిత గ్రామాలు రూపకల్పన కోసం అందరూ కృషి చేయాలని కోరారు. బేస్తవారిపేట తాసిల్దార్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యిస్తున్నారని, ప్రతి ఒక్క కుటుంబం పరిశుభ్రంగా ఉండాలని, ప్రజల ఆరోగ్యం వారి వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ పరిశుభ్రత మీదే ఆధారపడి ఉంటుందని తెలియజేయడం జరిగింది. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో క్లాప్ మిత్రలారా ద్వారా డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతుందని, సేకరించిన చెత్తను ఎస్ డబ్ల్యూపిసి నందు వర్మీ కంపోస్టు తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ వేస్ట్ గురించి వివరించి ఈ నెలలో వాటి సేకరణ జరగాలని తెలియజేయడం జరిగింది. తదుపరి ఎస్ఏఎస్ఏ కార్యక్రమమునకు సంబంధించి ప్రతిజ్ఞ, ర్యాలీలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తావా నాయక్, డిప్యూటీ ఎంపీడీవో శివబాబు ఏపీవో వర కుమార్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

నగరం, మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుదామని అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రహదారులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం, అందరూ ఆరోగ్యవంతులుగా ఉందాం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, చెత్తను చెత్తబుట్టలోనే వేయాలంటూ నినాదాలు చేస్తూ మానవహారంగా ఏర్పడ్డారు. తొలుత పాఠశాల ఆవరణ, రహదారులను శుభ్రపర్చారు. కార్యక్రమంలో ఎంఇఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎంపీడీఓ డి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సచివాలయ, పంచాయితీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవం




ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇడుపులపాడు గ్రామంలోని. విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి పేరి రెడ్డి తన సందేశంలో మాతృభాషా దినోత్సవం యొక్క గొప్పతనం గురించి వివరించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా భాషా వైవిధ్యాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి, ముఖ్యంగా మాతృభాష ప్రాముఖ్యతను గుర్తించడానికి జరుపుకుంటారు. యునెస్కో 1999లో దీనిని ప్రకటించింది. 2000 సంవత్సరం తర్వాత పది సంవత్సరము ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం జరుపుకోవడం మొదలైంది. తల్లి ఒడి, అమ్మ పలుకు లాంటి మాతృభాషలో విద్యాబోధన, సంభాషణ వ్యక్తి యొక్క ఆత్మవిశ్వాసాన్ని, సంస్కృతిని పెంపొందిస్తుంది. తెలుగు వంటి భాషలను కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు బండారు అనిల్ కుమార్ తన సందేశంలో ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి. ప్రతి భాషకు తనదైన విలువ, గొప్పతనం ఉంది. కొన్ని భాషలు మాట్లాడేవారు తగ్గిపోతుండటంతో అంతరించి పోతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను కాపాడుకోవాలి. మన మాతృభాష తెలుగు. ఇది ఎంతో మధురమైన, సంపన్నమైన భాష. తెలుగు భాషలో గొప్ప కవులు, రచయి తలు ఉన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, కథలు, పాటలు అన్నీ తెలుగులోనే నిలిచాయి. ఇప్పటి రోజుల్లో ఇంగ్లీష్‌కు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తూ, మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ మాతృభాషలో బలంగా నేర్చుకుంటే, ఇతర భాషలు కూడా సులభంగా నేర్చుకోవచ్చు. ఇంట్లో పిల్లలతో తెలుగులో మాట్లాడటం, తెలుగు పుస్తకాలు చదవడం, కథలు వినిపిం చడం వంటి అలవాట్లు పెంచాలిఈ కార్యక్రమ ంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

## ఏకీకృత సర్వేకు ప్రతి కుటుంబం సహకారం అందించాలి: ఎంపిడివో



బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి చెందిన సంక్షేమ పథకాలు అమలు లో ఏకీకృత కుటుంబ సర్వే కీలక భూమిక పోషిస్తుందని ప్రజలు , ప్రజా ప్రతినిధులు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ సర్వే కి సహకారం అందించాలని బాపట్ల యంపిడీవో బి.బాబురావు కోరారు. శనివారం మండల పరిధిలోని పూండ్ల గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వే ని ఎంపిడిఓ బి.బాబురావు పరిశీలించి సర్వే లో కుటుంబ సమగ్ర సమాచారం తో పాటు సంబందిత డాక్యుమెంట్లు కూడా అప్ లోడ్ చేయాలని సిబ్బంది కి సూచించారు. మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు, పూండ్ల పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

## గారపెంట ఆశ్రమ పాఠశాలలో ఎంపిడివో ఆకస్మిక తనిఖీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని గారపెంట చెంచుగూడెం ఆశ్రమ పాఠశాలను మండల అభివృద్ధి అధికారి మరియదాసు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమీక్షించారు. మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత, హాజరు, విద్యార్థుల వసతి సదుపాయాలపై కూడా ఎంపీడీవో వివరంగా ఆరా తీశారు. విద్యార్థుల సం క్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో, ప్రధాన ఉపాధ్యాయుడు,వార్డెన్ పాల్గొన్నారు.

# అనంతబాబుపై జగన్‌కు అమితమైన ప్రేమ: ఎమ్మెల్యే నక్కా



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్ ఒక దళిత యువకుడిని అత్యంత క్రూరంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తికి రాజ్యాంగ పదవి అప్పగించడం జగన్ నేర ప్రవృత్తికి నిదర్శనమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు,ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తీవ్రంగా మండిపడ్డారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల ప్రజలను వేధించే వారికి కీలక పదవులు ఇవ్వడం వైసీపీ రాజ్యాంగంగా మారిందని ఆయన విమర్శించారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ2022 మే 19న అర్ధరాత్రి జరిగిన దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య రాష్ట్రాన్ని కుదిపేసిందన్నారు.వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన యువకుడిని తీసుకెళ్లి చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు అని తెలిసి ప్రజలు షాక్‌కు గురయ్యారని తెలిపారు.ఎన్నికల ముందు“నా ఎస్సీలు,నా బీసీలు” అంటూ మాట్లాడే జగన్ రెడ్డి, అధికారంలో ఉండగా దళిత యువకుడిని హత్య చేసిన వ్యక్తికి అండగా నిలిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని,పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని విమర్శించారు.దళిత యువకుడి కుటుంబానికి న్యాయం చేయడంలో గత ప్రభుత్వం విఫలమైం దన్నారు. టీడీపీ పోరాటంతోనే కేసు పురోగమించి శిక్షపడిందన్నారు.జైలుకు వెళ్లిన కొన్ని రోజులకే బయటకు వచ్చి శాసనమండలిలో కూర్చోబెట్టడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు.తాజాగా సుప్రీంకోర్టు తీర్పు జగన్ పార్టీకి చెంపపెట్టులాంటిదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రశ్నిస్తే చంపడం, ఎదిరిస్తే అణచివేయడం జగన్ పాలన లక్షణమని అన్నారు. 20192024 మధ్య దళితులపై వేలాది దాడులు జరిగాయని,రాష్ట్ర వ్యాప్తంగా పలువురు దళితులు హత్యలకు గురయ్యారని పేర్కొన్నారు.దళితుల ఆత్మగౌరవం,భద్రత,హక్కుల పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



## మాతృభాషను పరిరక్షిద్దాం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మాతృభాష మన భావాలను సులభంగా వ్యక్తపరిచేసాధనమని రామ చంద్రనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సిద్ధంనాగ మల్లేశ్వరరావు అన్నారు.శనివారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా రామచంద్రనగర్ ప్రాథమిక పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అంతర్జాతీయమాతృభాషా దినోత్సవం మనకు మన మాతృ భాషపై గౌరవం కలిగించేందుకు,భాషా వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రేరణ ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ‘అ‘అక్షర ఆకృతిలో ఏర్పడి తెలుగు భాషాభి మానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.




## హనుమంతునిపాడులో ‘స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర’

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగ మండల పరిషత్ కార్యాలయం పరిధిలో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు ప్రోగ్రామ్ ప్రాధాన్యత గురించి సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యావత్తు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్సై

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధన లు ప్రతి ఒక్కరూ పాటించాలని హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు అన్నారు. శనివారం మండల పరిధిలో కంభం-కనిగిరి రహదారిలో వాహనాలను తనిఖీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమిగా నమోదు కావాలి: జనసేన నాయకులు



వేటపాలెం మేజర్ న్యూస్ : జనసేన పార్టీ శ్రేయోభిలాషులందరూ “ఉద్యమి”గా నమోదు చేసుకోవాలని పార్టీ నాయకులు కోరారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ ఆలా అనిల్ కుమార్ సూచనలతో చీరాల నియోజకవర్గ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత వికాస విభాగ అధ్యక్షుడు బుద్ధి శ్రీహర్ష, ఐటీ కోఆర్డినేటర్ భూపతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమయ్యే క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బాపట్ల పార్లమెంటరీ పరిశీలకుడిగా నియమితులైన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా సభ్యత్వం తీసుకోవాలనుకునే వారు, పునరుద్ధరణ చేసుకునే వారు సాధకులను సంప్రదించాలని సూచించారు. నాయకుడు ఆర్.కే. నాయుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలను ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా విభజించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు సమయంలో సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రతినిధిని నియమించనున్నట్లు చెప్పారు. ఐదవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చీరాల నియోజక వర్గంలో ఘనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బాసి పైడియ్య రెడ్డి, తోట అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ముగిసిన ఆరు రోజుల వర్కుషాప్



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, లో పైథాన్-డి జాంగో పై వర్క్ షాపు విజయవంతంగా ముగిసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామక ష్ణారావు మరియు కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు తెలిపారు. కళాశాలలోని సి. యస్.ఇ, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ సి ఎస్ ఈ ఐఓటి) విభాగము వారి ఆధ్వర్యములో ఈనెల 16నుండి 21వరకు బి.టెక్ రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు పైథాన్ డి జాంగో పై 6 రోజుల వర్క్ షాపును నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారి సహకారముతో యస్. రాజేష్ ఆధ్వర్యములో నిర్వహించినట్లు సి ఎస్ ఈ ఐ ఓ టి విభాగాధిపతి డాక్టర్ యస్. ఇంద్రనీల్ తెలిపారు. ఈ వర్క్ షాపు లో పైథాన్ - డి జాంగో పై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిపై ప్రయోగాలను నిర్వహించారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక కంప్యూటర్ కోడింగ్ లో పైథాన్ - డి జాంగో ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నదని, విద్యార్థులు దీనిపై ద ష్టిని పెట్టినట్లైతే విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు.ఈ వర్క్ షాపులో సి ఎస్ ఈ ఐఓటి విభాగ అధ్యాపకులు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి చిత్రపటాల అవమానంపై నిరసన



వేటపాలెం, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ నాయకులు శనివారం స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం బయట నిరసన చేపట్టి అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. శాసనమండలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలతో అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారని ఖండించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే ఇటువంటి చర్యలు చేపట్టారని ఆరోపించారు. ఈ విధమైన ప్రవర్తన హిందువుల మనోభావాలను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. శాసనమండలిలో జరిగిన ఘటనపై మండలి చైర్మన్ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోలకం చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ కే. జనార్దన్ రావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగు, జి. సీతారామాంజనేయులు, నాసిక వీరభద్రయ్య, గుత్తి ప్రసాద్ రావు, మాచర్ల సాంబశివరావు, శంకర్రావు, పి. బాలచంద్ర, బుర్ర కవిత తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పసుమర్తివారిపాలెంలో పొలంబడి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నాణ్యమైన పంట ఉత్పత్తులు పంట సాగులో తక్కువ ఖర్చులతో అధిక దిగుబడులు సాధించాలంటే పొలంబడి ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. శనివారం నిజాంపట్నం పంచాయతీ పసుమర్తి వారిపాలెం లో వ్యవసాయ అధికారి విజయరాజు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మారుకా మచ్చల పురుగుపై నిరంతరం నిఘా వేయాలని ఈ పురుగు యొక్క లార్వా లేత పచ్చ రంగులు మచ్చలను కలిగి ఉంటుందని కాయలు గూడులను కలిపి తింటుందని ఆయన చెప్పారు. వాటి నివారణకు అందుబాటులో ఉన్న అన్ని సమగ్ర సర్వ రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉధృత ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరానికి నాల్యురెన్ 200 మిల్లీ మీటర్లు లేదా దయాడో కార్బో 250 గ్రాములు 200 లీటర్ల నీటిలో పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మినుము పైరులో పరిసరాల విశ్లేషణ నిర్వహించారు. కార్యక్రమంలో విఏఏ అజయ్ గోపి, రైతులు పాల్గొన్నారు.



## ఈపంట నమోదుకు 25 ఆఖరు

రేపల్లె, మేజర్‌న్యూస్: రబీ పంట 2025- 26 ఈనెల 25వ తేదీ ఈ పంట నమోదుకు ముగింపు గడువు అని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. శనివారం ఈ పంట నమోదు వల మినుము ,పెసలు, మొక్కజొన్న, జొన్న,ఇతర పంటలు ప్రభుత్వం తరపున కొనుగోలు చేయడానికి ఈ పంట చేయించుకొని ఉండాలన్నారు.అకాల వర్షాలు కురిసినపుడు నష్టపరిహారం అందుకోవాలి అంటే ఈ క్రాప్ తపనసరి అని తెలిపారు. పంట బీమా అందాలి అన్న ఈ పంట చేయించుకోవాలన్నారు.ఈ పంట నమోదు కొరకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ (ఏపీ ఎఫ్ ఆర్) నెల 28 తారీకు తో ముగిస్తుందని.కనుక రైతులు ఎవరైతే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి లేని యెడల ప్రభుత్వం తరపున వచ్చే ప్రభుత్వ పథకాలు అన్నిటికీ అనర్హులు అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు సమీపం లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు.




## కూచిపూడిలో జాతీయ క్షయ నిర్మూలన

నిజాంపట్నం, మేజర్ న్యూస్: టీబీ లక్షణాలు దీర్ఘకాలంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రక్తం కక్కడం వంటి లక్షణాలు ఉంటాయని వెంటనే ఎక్సరే, స్పూటమ్ పరీక్షలు సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ నాగార్జున తెలయజేశారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్ టిఈపి) ఆధ్వర్యంలో కూచినపూడి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మరియు రేపల్లె టిబి యూనియన్ సహకారంతో శనివారం కూచినపూడిలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయోజనాలు డైరెక్ట్ ర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డి బి టి) ద్వారా నిక్షయ్ పోషణ యోజన కింద కలకు రూ1000 పోషకాహార సహాయం నిక్షయ్ మిత్ర సమాజ సహాయం గురించి వివరించారు. మరియు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి టౌన్ అధ్యక్షుడిగా మిట్టా చంద్రశేఖర్‌రెడ్డి నియామకం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా బేస్తవారిపేట వైఎస్ఆర్‌సిపి టౌన్ అధ్యక్షుడు మిట్ట చంద్రశేఖర్ రెడ్డి నియమించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కుందూరు నాగార్జునరెడ్డి శనివారం తెలిపారు. బేస్తవారిపేట వైయస్ఆర్సీపీ టౌన్ అధ్యక్షుడిగా మిట్ట చంద్రశేఖర్ రెడ్డిని నియమించడానికి సహకరించిన బేస్తవారిపేట మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ రెడ్డి, బేస్తవారిపేట మండల అధ్యక్షుడు వేగనాటి ఓసురారెడ్డి,బొంతల లక్ష్మణ్, దూదేకుల కాజా మియా, కొండ రఘునాథరెడ్డి, బేస్తవారిపేట సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి, చిట్టి మల్లికార్జున, పిచ్చయ్య, చిరంజీవి, రంగయ్య, బేస్తవారిపేట వైఎస్ఆర్సిపి మండల సెక్రెటరీ సిద్దయ్య, పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాగునీటి పైపులైను వెంటనే పునరుద్ధరించాలి



రామకృష్ణాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ రామకృష్ణాపురంలో పగలగొట్టిన పైపులైను వెంటనే పునరుద్ధరించాలని 139 బీసీ కులాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ మిరియం శ్రీనివాసులు శనివారం తెలిపారు. గ్రామ ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బందిలేకుండా చూడాలని స్థానిక బిపిసియల్ ఆఫీస్ వద్ద జరిగిన నిరసనలో ఆయన డిమాండ్ చేశారు. బిపిసిల్ సిబ్బంది తమ పనుల కోసం కరేడు నుండి రామకృష్ణ పురంకు వెళ్ళే త్రాగునీటి పైపులైను దెబ్బ తినడంతో రామకృష్ణ పురం ప్రజలు పది రోజుల నుండి త్రాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయితీలో ఫిర్యాదు చేసినా బిపిసియల్ సిబ్బందిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పైపులైను పునరుద్ధరించాలని,లేనిచో ఒంగోలు కలెక్టరేట్ దగ్గర బారీఎత్తున నిరసన తెలియజేస్తామని శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఖాళీ బిందెలలతో బారీ ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చర్యలను ఖండిస్తున్న అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇండియా ఏ1 ఎక్సపోలో నిన్నటి రోజు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ గుండాలు భారత మండపముపై దాడి చేసి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరచడం చాలా బాధాకారమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన దౌర్జన్య దుందుడుకు చర్యలకు ఆ పార్టీ రాహుల్ గాంధీ బాధ్యత వహించి ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీ పార్టీ నాయకులకు బేషరత్తుగా వారి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. అంతే కాకుండా బీజేపీ నాయకులు ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుల పార్టీ, దేశ సుపరిపాలన అందించే ప్రధానమంత్రి మీద ఇటువంటి చేయకూడని వ్యాఖ్యలు చాలా బాధాకరమన్నారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారునిగా సీతారామాంజనేయ ప్రసాద్

### ఉత్తర్వులు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారునిగా చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్ నియమితులైయ్యారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం శనివారం నియామక ఉఉత్తర్వులను విడుదల చేసింది. ఈ పదవీ కాలం రెండు సంవత్సరాలు కొనసాగనుంది. నూతన నియామకంపై సీతారామాంజనేయ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో పాటు ప్రభుత్వ పెద్దలకు, పదవీ రావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పదవీ రావడంపై ప్రసాద్‌కు అభినందనలు వెల్లువెత్తాయి.

# ఛలో విజయవాడ విజయవంతం చేయండి

### సమర శంఖం పోస్టర్ ఆవిష్కరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ఎస్టీయూ శాఖ ఇచ్చిన సూచనల మేరకు దశల వారి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా ఈనెల 25వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా ఎస్టీయూ శాఖ అధ్యక్షులు టి.కె.యస్. ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ సమక్షంలో ఎస్టియు సమర శంఖం పోస్టర్‌ను జిల్లా అధ్యక్షులు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.కె.యస్.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కోరుతూ ఎస్టియు రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపుమేరకు దశల వారి పోరాటంలో భాగంగా జనవరి 30వ తేదీ అన్ని మండల కేంద్రాల్లో తహసిల్దార్లకు మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించామని, రెండవ దశలో పోరాటంలో భాగంగా మార్కాపురం జిల్లా కలెక్టరేట్ ఆఫీసు ఎదురుగా మార్కాపురం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించామని, ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిర్దిష్టమైన హామీ లభించకపోవడంతో ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేపట్టి విజయవాడ అలంకార్ సెంటర్లోని ధర్నా కేంద్రం వద్ద రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఎస్‌టియు సంఘం నాయకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తరలి వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లామహిళా ఉపాధ్యక్షులు మేరి క్యారిలియన్, ఎన్టియు జిల్లా కౌన్సిలర్ శివాపురం రమేష్ బాబు, ఎస్‌టియు గిద్దలూరు మండల గౌరవ అధ్యక్షులు సూరె చెంచయ్య, ఎస్‌టియు మార్కాపురం జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి యమ్ జయశ్రీ, కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి, వెంకట రామి రెడ్డి, గురునాథ రెడ్డి, పి.నాగేశ్వర రావు, విశ్వనాథరెడ్డి, వెంకటేశ్వర్లు, రిబ్కా, జ్యోతి, ఆనంద కుమారి, రత్నావళి, కరుణానిధి, వింధ్యావతి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పామూరులో 700 మందికి అన్నదానం

పామూరు, మేజర్‌న్యూస్: ఆసుపత్రిలో అనారోగ్యంతో వచ్చిన రోగులకు చికిత్స అందించడంతో పాటు ఆకలితో అలమటించే పేదలకు అన్నం పెట్టడం ద్వారా డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం 700 మందికి పైగా అన్నదానం చేశారు. ఈసందర్భంగా మల్లికా ర్జునరెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైద్యం నా వృత్తి కానీ ఆకలి కూడా ఒక వ్యాధే ఆ వ్యాధికి మందు అన్నమే అని చెప్పారు. అందుకే ప్రతి శనివారం మధ్యాహ్నం




ఒంటి గంట నుంచి 3 గంటల వరకు అన్నదానం చేస్తున్నామని మల్లికార్జునరెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి.మల్లి కార్జునరెడ్డి, యువ సముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.మాధవరెడ్డికి తెలియజేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో జీరో లిట్టర్ గవర్నెన్స్



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంతో పరిశుభ్రమైన ఆకుపచ్చ ఆరోగ్యకరమైన ఆంధ్రను నిర్మించడానికి ఫిబ్రవరికి గాను ఏర్పాటు చేసిన జీరోలిట్టర్ గవర్నెన్స్ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, సచివాలయాల ఎంజిఓ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో శనివారం మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీలో విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీల పిడిఓలు సిబ్బందితో కలిసి క్లాప్ మిత్రాలను వెంటబెట్టుకొని పారిశుధ్య వాహనాలతో పురవీధులు గుండా వెళ్లి చెత్త అనేది ఎక్కడ కనపడకుండా జీరో గ్యాప్ పారిశుధ్యం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని బ్లీచింగ్ చల్లి, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నినాదాలతో పారిశుద్ధ్య చర్యలు చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అనంతరం ఆయా గ్రామపంచాయతీ కార్యాల యాల వద్ద పాఠశాలల వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంఆర్‌సి, ఎంసిఓ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 'మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేద్దాం'

దర్శి, మేజర్‌న్యూస్: దోపిడీ రహిత సమానత్వ సమాజం సాధన కోసం మార్క్సిస్టు సిద్ధాంతాన్ని, సమాజ పరిణామాలను మరింత లోతుగా అధ్య యనం చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్లో శనివారం రెడ్ బుక్ డే సందర్భంగా చదువుదాం, సమాజాన్ని మార్చు దాం అనే క్యాప్షన్‌తో సిపియం దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా లెనిన్ రాసిన సామ్రాజ్యవాదం అనే గ్రంథం మీద దరిశి సుంద రయ్య భవనంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థ బలంగా ఉన్నంతకాలం సామ్రాజ్యవాద దేశాలు ప్రజలకు సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు అమలు చేశాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేవీ పిచ్చయ్య, గోగు వెంకయ్య, పంటా ఏడుకొండలు, చిరుపల్లి అంజయ్య, పాల్గొన్నారు.



## దాత సహకారంతో పాఠశాలలో రూ.1.30లక్షలతో నాపరాళ్ళు నిర్మాణం

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఖాళీ ప్రదేశాన్ని అదే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సూరసాని శ్రీనివాసులు రెడ్డి సహకారంతో నాపరాళ్ళు నిర్మాణం చేపట్టారు. ఉపాధ్యాయులు అడిగిన వెంటనే 1 లక్ష 30 వేల రూపాయలు వెచ్చించి పాఠశాల ఆవరణలో నాపరాళ్ళు వేయించి అందంగా తయారు చేశారు. ఈ సంధర్భంగా దాత తల్లిదండ్రులు సూరసాని రమణారెడ్డి, రమణమ్మలను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ షేక్ సంధాని బాషా, ఉపాధ్యాయులు రుషేంద్ర, భాస్కర్, వయేలా, శ్రీను, రామకృష్ణ, మాల్యాద్రి, రమా, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికి మాతృ భాషపై మక్కువ ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పి.ఎం.శ్రీ.ఆదర్శ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి పద్మావతి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని భాషలు సమానమే అయితే ప్రతి ఒక్కరూ మాతృ భాషకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇటీవల విడుదలైన పరాశక్తి అనే తమిళ సినిమా మాతృ భాషకు ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో తెలియచేసిందన్నారు .మన సంస్కృతీ సంప్రదాయాలు మాతృ భాష ద్వారానే ఒక తరం నుండి ఇంకొక తరానికి అందుతాయని అందుకే ప్రతి ఒక్కరూ మాతృ భాషాభిమానం తప్పక కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన తెలుగు పద్యాలు, పాటలు, ఉపన్యాసాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులందరూ పాల్గొని తెలుగు భాష గొప్పదనాన్ని చాటి చెప్పారు.



# మాతృభాషను కాపాడుకుందాం: కుర్రా ప్రసాద్‌బాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమం జరిగింది. తొలుత తెలుగు తల్లి చిత్రపటానికి పలువురు కవులు సాహితీవేత్తలు పుష్పమాలలు వేసి తెలుగు భాషను పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. జయహో తెలుగు తల్లి... తెలుగు భాష వర్ధిల్లాలి అంటూ ఏక కంఠమై నినదించారు. అనంతరం సమాఖ్య గౌరవాధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు పర్యవేక్షణలో జరిగిన సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉగ్గుపాలతో వచ్చే మాతృభాషను కాపాడుకునేందుకు మనందరం కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగభైరవ కళా పీఠ అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే చిన్నారులు తెలుగు భాషలో పట్టు సాధించేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని, తద్వారా భవిష్యత్తులో ప్రపంచ నలుమూలల తెలుగు భాష దేదీప్యమానంగా ప్రజ్వరిల్లుతుందని అన్నారు. ఈ సభా కార్యక్రమంలో వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు కనుమల రాఘవులు, అంగలకుర్తి ప్రసాద్, యువి రత్నం, గుంటూరు సత్యనారాయణ, పిన్ని వెంకటేశ్వర్లు ఓరుగంటి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు వెంకటేశ్వర్లు, మద్దులూరి వెంకట సుబ్బారావు, వెన్నూరు నాగేశ్వరరావు, తాతా శ్రీనివాసులు, పొదిలి బాల గురవయ్య, మువ్వా నాగేశ్వరరావు, పాత శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.







## కార్మికులు ఐకమత్యంతో పోరాడాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శ్రమజీవుల దోపిడీకి వ్యతిరేకంగా కర్షకులు కార్మికులు ఐకమత్యంగా పోరాడాల ని సిపియం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. శని వారం స్థానిక కార్యాలయంలో రెడ్ బుక్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ బుక్స్ నందు పొందు పరచిన అంశాలను చదివి సమాజాన్ని మార్చాలని అదేవి ధంగా కార్మికులు శ్రమజీవుల కష్టాన్ని దోపిడీ చేయడం కొనసాగుతున్నట్లు కష్టానికి తగిన ఫలితం సాధించడానికి శ్రమజీవులు పోరాటం చేయాలని అన్నారు. ఊసా రాజ్యలక్ష్మి, యస్.తిరుపతిరెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి నగరోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శనివారం స్వామివారి నగరోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. బాపయ్య నగర్ నుంచి వేటపాలెం, దేశాయిపేట పురవీధుల స్వామివారి ఊరేగింపు ఘనంగా సాగింది. భక్తులు హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధులన్నీ భక్తజన సందోహంతో కళకళలాడాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ ప్రతినిధులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు, అమీరిశెట్టి వెంకటేశ్వర్లు, బిల్లూరి శ్రీనివాసరావు, పోలకం చంద్రశేఖరరావు, శివాజీ మల్లికార్జునరావు, పోలయ్య సురేష్, లలిత బాబు, తదితరులు పాల్గొన్నారు. నగరోత్సవం సందర్భంగా భక్తులకు 50 కిలోల పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఉత్సవాలు భక్తి పరవశంలో ముగిశాయి.

## గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం రామచంద్ర నగర్ గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు, గ్రామస్తులకు అవగాహనసదస్సునుఏర్పాటు చేశామని బ్యాంకుమేనేజర్ కె. మధుసూదనరావు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు సేవలపై కళాకారులతో అవగాహన కళాజాత నిర్వహించామని, కళా జాత బృందంద్వారా బ్యాంకు సేవలను గ్రామస్తులు, ఖాతాదారులు ఎలా వినియోగించుకోవాలో నాటక, పాటల రూపంలో అర్థమయ్యే రీతిలో వివరించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ సేవలపై ప్రతిఒక్కరు అవగాహనకలిగి ఉండాలని, అధిక వడ్డీలకు ఆశపడి ప్రైవేటుసంస్థల వద్ద డిపాజిట్లుచేసి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వ రంగసంస్థ బ్యాంకుల్లో మాత్రమే ప్రజలు డిపాజిట్లుచేసుకుంటే భద్రత లభిస్తుందని, భారత ప్రభుత్వం ఖాతాదారులకు జీవన్ జ్యోతి బీమాయోజనపథకం, సురక్షబీమా పథకం, అటల్ పింఛన్ యోజన, జనరల్ ఇన్సూరెన్స్ పథకాలను అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు బి. పోతురాజు, ఎన్.శిరీష, టీ.నాగ ఫణింద్ర, షేక్ జాన్ బేగం, మురళి సింగ్, అనిల్ కుమార్, బ్యాంకు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## శెనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలో శనగకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. రైతులు కొనుగోలు కొరకురిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారంనుండి ప్రారంభం అవుతుందని, సోమవారంనుండి కేంద్రాలు తెరి సేందుకు అధికారులు తగిన ఏర్పాట్లుచేస్తున్నారని ఆయన తెలిపారు. చిన్నగంజాం, కడవకుదురు, గొనసపూడి, చింతగుంపల, సంతరావూరు, పెదగంజాం, మున్నంవారిపాలెం మొదలగు గ్రామాల్లో ఎక్కువ విస్తీర్ణంలో శనగపంటసాగు అ వుతుందని, గతసంవత్సరం పంట నిల్వలు కోల్డ్ స్టోరేజీలలో కొనుగోళ్లు లేక పేరుకుపోయి ఉన్నాయని, ఈ సందర్భంగారైతుల కష్టాలనుగుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది పంట కొనుగోలు చేయుటకు నిర్ణయించిందని ఆయన తెలిపారు. నిర్ణయించిన లక్ష్యం మేరకు మార్కుఫెడ్ ద్వారా శనగ పంట కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన ఒక ప్రకటనలోతెలిపారు. తేమ14 శాతం ఉంటే క్వింటాకు మద్దతు ధర 5875 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. ఈ పంటలో రైతు పేరు నమోదు అయ్యుండాలని, గ్రామవ్యవసాయ సహాయకులు ద్వారా సీఎం యాప్ లో వివరాలను నమోదు చేస్తే పంటను ఎప్పుడు కొనేది సెల్ ఫోన్లకు మెసేజ్ వస్తుందని, నిర్ణయించిన తేదీన రైతు తన పంటను అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతిసంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, శనగపంట ఎకరాకు 8నుంచి10క్వింటాళ్ల వరకు దిగుబడులువస్తాయని, ఈ క్రాప్ లో నమోదైన మేరకు పది ఎకరాల రైతు సగటున100 కింటాళ్ల వరకు విక్రయించుకోవచ్చని, మిగిలింది మరుసటి రోజు అమ్ముకోవాల్సి ఉంటుం దన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది పంట నమోదైన రైతుల వద్ద నుంచి మాత్రమే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలుచేసిన శనగలను నిల్వ చేసేందుకు అవసరమైన గోతాలు, రవాణా, గోదాములను పరిశీలిస్తున్నామని తెలిపారు. కోల్డ్ స్టోరేజీలలో నిల్వ ఉన్న శనగల విషయమై ప్రభుత్వము ఇంకాఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, దళారుల చేతిలోమోసపోవద్దని ఆయన కోరారు. శనగతో పాటు మినుములు మద్దతుధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, పంట అమ్మేటప్పుడు రైతులుఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతాకు లింక్ అయిందా లేదా అని చూసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈ చెక్ ఈ వేస్ట్ నియంత్రణపై అవగాహన



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర " కార్యక్రమం లో భాగంగా ఈ చెక్ ఈ వేస్ట్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ వేస్ట్ వల్ల కలిగే దుష్ఫలితాలను ప్రజలకు తెలియజేసి గృహాల నుండి వచ్చే ఎలక్ట్రికల్ వేస్ట్ ను విధిగా ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులకు అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా పట్టణ పరిధిలోనీ బాలుర హాస్టల్ లో కూడా ఈ పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహాత్మ గాంధీ కలను నిజం చేయాలి అనీ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాజీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానా: ఎస్సై

మద్దిపాడు, మేజర్ న్యూస్: హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తే నిర్మాణాలుహెల్మెట్ లేకుండా జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తే జరిమానాలు విధిస్తామని మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య అన్నారు శనివారం రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులతో రోడ్డు ప్రమాదాలపై రోడ్డు ప్రమాదాలపై గుండ్లపల్లి పరిశ్రమల కేంద్రం వద్ద సీతారాంపురం కష్టాలు వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాడు ఎస్ఐ వెంకట సూర్య మాట్లాడుతూ మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేవారు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రణ చేపట్టాలని తెలిపారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ఎస్సై వెంకట్ సూర్య తెలిపారు. లైసెన్సులు లేని వాహనం నడిపే వారికి జరిమానా దించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ.65 లక్షలు స్త్రీనిధి బకాయిలు: ఏజీఎం బుల్లెయ్య

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలో స్త్రీ నిధి క్రింద తీసుకున్న రుణాలు రూ.65 లక్షలు వసూలు కావాల్సి ఉందని, అవి మొండి బకాయిలుగా మిగిలాయని ఏజీఎం ఆర్.చిన్న బుల్లెయ్య తెలిపారు. శనివారం కొనకనమిట్ల ఎస్సీ కాలనీలలో ఫుట్ ఆన్ స్ట్రీట్ కార్యక్రమంలో భాగంగా స్త్రీ నిధి వసూళ్ల కోసం ఇంటింటా తిరిగి పొదుపు మహిళలతో మాట్లాడారు. విధిగా చెల్లించాలని సూచించారు. చెల్లించకపోతే జరిగే నష్టాల గురించి వివరించారు. కనీసం రూ.35లక్షలు చెల్లించినట్లయితే స్త్రీ నిధి కింద మండలంలోని పొదుపు గ్రూపులకు రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఒక్కొక్కగ్రూపుకు స్త్రీ నిధి కింద రు.8 లక్షల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందన్నారు. మండలానికి 20 కోట్లు వరకు రుణం తీసుకునే వె సులుబాటు ఉందన్నారు. స్త్రీ నిధి ఎండి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి వెళ్లిఈ వసూళ్ల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెలుగు సిబ్బంది అందరూ రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి ప్రత్యేక అధికారి జే మోహన్, మేనేజర్లు సులోచన, రాజేశ్వరి, విఓఏలు పాల్గొన్నారు.





## చిన్నారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలుపుదాం: తహసీల్దార్

దర్శి, మేజర్‌న్యూస్: చిన్నారి పునర్విక కాపాడేందుకు తమ వంతు గా ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం చేద్దామని దర్శి తహసీల్దార్ శ్రావణ్‌ను కోరారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన చిన్నారి పునర్విక ఎస్. యం. ఎ అనే అరుదైన వ్యాధితో బాధపడుతుంది. ఈ అరుదైన వ్యాధి నుంచి పాపను కాపాడడానికి సుమారు 16 కోట్ల విలువైన చికిత్స అవసరం. చిన్నారి పునర్విక చికిత్సకు ఆర్థిక సహాయం చేయుటలో భాగంగా తహశీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్ దర్శి మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. తన వంతు సహాయంగా తహశీల్దార్ పదివేల విరాళం అందజేసి, అనంతరం విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఉప్పుగుండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జన శిక్షణ సంస్థ, ఒంగోలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు ప్రధానోపాధ్యాయురాలు యస్. కృష్ణవేణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "తెలుగులో మాట్లాడుదాం, తెలుగులో పాడుకుందాం, తెలుగులోనే ఆడుకుందాం" అంటూ జుంటు తేనియలకన్నా మృదుమధురమైనది మన తెలుగు భాష అని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్ రూపొందించిన 'అ' అక్షర ఆకారంలో 100 మంది విద్యార్థులను ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు నత్తల కృష్ణ, హరికృష్ణంరాజు, శ్యామ్ సునీల్, శివకృష్ణ, రాహేలు, నాగవర్ధిని తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు భాష మధురమైనది
### ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరావు



పంగులూరు, మేజర్‌న్యూస్: భాషలన్నిటికన్నా తెలుగు భాష ఎంతో మధురమైనదని, తీయనైన మాతృభాష తెలుగు భాష అని మండలంలోని కళ్ళం వారి పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ సత్యనారాయణరావు అన్నారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థులకు పద్యాల పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ కన్నతల్లిని మరువకూడదని, అలాగే మాతృభాషని, మాతృదేశాన్ని కూడా మరువకూడదని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు బహుమతులను గెలుచుకున్నారు. ఈ పోటీలలో 4,5 తరగతుల విద్యార్థులు బొప్పూడి పల్లవి, బొప్పూడి ఇంద్ర, పత్తిపాటి కీర్తన సాహిత్యలు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. మూడవ తరగతి విద్యార్థులు డి. శిరీష, విషిత ,నాగేశ్వరి ,లు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారు. ఒకటి, రెండు , తరగతులు విభాగంలో పాలపర్తి జయకృష్ణ,అభిషేక్ పాల్,విజయ్ కుమార్లు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను గెలుపొందారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. వెంకట రావు,బి. వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని చందలూరు స్వర్ణ గ్రామ పరిధిలోని విద్యార్థులకు శనివారం పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. గ్రామంలో గల రోడ్లపై చెత్త లేకుండా, పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో స్వరూప రాణి విద్యార్థులకు సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని, ప్రజల ఆరోగ్యంగా ఉంటే గ్రామ ఆర్థిక పరిస్థితి కూడా బాగుంటుందని ఆమె సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో గ్రామాన్ని చెత్త లేని గ్రామంగా నిర్వహిస్తామని ఆమె ప్రమాణం చేయించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలతో కొంచెం సేపు ముచ్చటించి పౌష్టికాహారం గురించి ప్రీస్కూల్ యాక్టివిటీ గురించి అంగన్వాడి టీచర్ తో కూడా మాట్లాడారు. వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సింగారావు, డిప్యూటీ ఎంపీడీవో కే. సుమంత్ ,మండల స్వర్ణ గ్రామాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ, ఏపీవో కే. సంతోషం, ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారి కళ్యాణి,చందలూరు స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్ సేవలు ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జీజీహెచ్ ఆవరణలో రూ.50 లక్షలతో ఆయుష్ వైద్యశాఖకు శ్రీకారం**

**నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆయుష్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు జీజీహెచ్‌లో ఆవరణలో రూ.50లక్షలతో నిర్మితం కానున్న ఆయుష్ వైద్యశాల నూతన భవనానికి దామచర్ల భూమిపూజ చేశారు. ముందుగా ఎమ్మెల్యే దామచర్లకు ఆయుష శాఖ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ శేఖర్ రాజు, వైద్య బృందం సాదర స్వాగతం పలికారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయుష్ సేవలు ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన భవనం కూడా నిర్దేశిత సమయంలో పూర్తి కావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జీజీహెచ్ సూపరిండెంట్ నామినేని కిరణ్ మాట్లాడుతూ జీజీహెచ్‌లో ఆయుష్ వైద్యశాల ఉండటం ఎంతో సంతోషం అన్నారు. అన్నీ రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, ప్రజలు కూడా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ శేఖర్ రాజు మాట్లాడుతూ ఆయుష్ శాఖ సేవలు విస్తరించాలనే ఉద్ధేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ఆయుష్ వైద్యశాలల నూతన భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. రూ.50లక్షలతో జీజీహెచ్ ఆవరణలో ఆయుష్ వైద్యశాల నిర్మితం కానుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈవైద్యశాలలో ఆయుర్వేద, యునానీ, హోమియో విభాగాలు ఉంటాయని, పంచకర్మ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా ఆయుష్ వైద్య సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ శాఖలో సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ భీమనాథ్, భ్రమరాంబలతో పాటు కార్యాలయ సూపరిండెంట్ కోటేశ్వరమ్మ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.







# డిసీసీ వద్ద టెన్షన్.. టెన్షన్

**జిల్లా కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి యువ మోర్చా**

**అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ శ్రేణులు**

**కార్యాలయం వద్ద ఉద్రిక్తత, రంగంలోకి పోలీసులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం హై టెన్షన్ చోటు చేసుకుంది. బిజేపి యువ మోర్చా కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వడంతో అక్కడ ఉధృక్తత వాతావరణం అలుముకుంది. విషయం తెలుసుకున్న ఎన్ఎస్‌యుఐ, పార్టీ నేతలు కార్యాలయానికి చేరుకున్నారు. బిజేవైఎం శ్రేణులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం అలుముకుంది. రంగంలోకి దిగిన తాలూకా పోలీసులు ఇరువర్గాలను సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. బిజేవైఎం శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసుందుకు ప్రయత్నించగా తాలూకా సిఐ నేతృత్వంలో పోలీసులు అడ్డుకున్నారు. అదే సమయంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల చంద్రనాయక్ బిజేపిపై వ్యతిరేక నినాదాలు చేశారు. దీంతో పోలీసులు చంద్రనాయక్‌తో పాటు కార్యకర్తలను కార్యాలయంలో తీసుకెళ్లారు. దీంతో ఇరువర్గాల శాంతించాయి.

**మళ్లీ రిపీట్ అయితే ఊరుకోం....**
**– బిజేవైఎం జిల్లా నేతలు హెచ్చరిక**

అంతర్జాతీయ సమ్మిట్ కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని సమావేశం కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకులుగా చెప్పుకునే కొంతమంది గుండాలు అర్ధనగ్నంగా చొక్కాలు విప్పుకొని ఆ సమ్మిట్ జరుగుతున్న కార్యాలయాన్ని ముట్టడించడం బిజేవైఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జిల్లా యువ మోర్చా అధ్యక్షులు శింగోతు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఊరుకునే ప్రసక్తే లేదని నేతలు హెచ్చరించారు. బీజేపీ యువమోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు సింగోతు రాజేష్ వర్మ, యువమోర్చా ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తలుపుల నాయక్, యువమోర్చా ఉపాధ్యక్షులు కాకర్ల నాగశేషులు, యువమోర్చా ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు కపులా రామంజి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి అమరసింహం, మాజీ ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజేవైఎంకు పోలీసులు మద్దతు సిగ్గు చేటు**
**– ఎన్ఎస్‌యుఐ బాల చంద్రుడు నాయక్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించిన బిజేవైఎం శ్రేణులను అడ్డుకోకుండా ఎన్ఎస్‌యుఐ నేతలు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం సిగ్గు చేటని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాల చంద్రుడు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు మాపై దురుసుగా ప్రవర్తించారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజేవైఎంకి పోలీసు మద్దతు సరికాదని సూచించారు. జిల్లాఎస్పీ పోలీసులపై చర్యలు తీసుకోవాలని, వారి ఎన్ఎస్‌యుఐకి క్షమాపణులు చెప్పాలని డిమాండ్ చేశారు.

**బిజెపి నిరంకుశ ధోరణి నశించాలి :శ్రీపతి సతీష్**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బిజెపి నాయకుల నిరసనను నగర కాంగ్రెస్ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ తీవ్రంగా ఖండించారు. స్థానిక డిసిసి కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఏమి వరగపెట్టింది లేదని ఎక్కడో చైనా నుండి తయారుచేసిన రోబోలను డ్రోన్లను భారత ఏఐ సమ్మిట్‌లో ప్రదర్శించి అవి మన వస్తువులుగా చెప్పడం ప్రపంచ దేశాల ముందు తలదించుకోవాల్సి వస్తుందని అమెరికా ముందు ఎందుకు రాజీ పడుతున్నాడో మోడీ అర్థం కావడం లేదని దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా నిర్ణయించే స్థాయికి మోడీ దిగజారాడని ఇది దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బిజెపి నాయకులు నిరసన తెలపడం సిగ్గుమాలిన చర్య అని సతీష్ ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గొప్పల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రపై నిర్లక్ష్యం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజన్ 2047 లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకుల సమన్వయంతో మండలంలో నిర్వహించవలసిన అధికా రులు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం నామమాత్రంగా నిర్వహించడం పట్ల అధికారులకు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వాహణపై ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు గ్రామాలలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రపై ప్రజలకు అవగాహన కల్పించాడం పరిశుభ్రత అంటువ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు చెత్తసేకరణ చెత్తసంపద కేంద్రాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి విస్తృత ప్రచారం నిర్వహిస్తుంటే స్థానిక అధికారులు మాత్రం ఇవేమీ మాకు పట్టవంటూ కేవలం కొందరు అధికారులు నామమాత్రంగా స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించడం చూస్తుంటే ప్రభుత్వ కార్యక్రమాలపై నిర్లక్ష్యం వ్యవహరించడం గమనార్హం. అంతేకాకుండా గతంలో కూడా పలు పర్యాయాలు స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించక పోవడం అధికారుల నిర్లక్ష్యం అర్థమవుతుంది.






# సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రేపల్లె మేజర్ న్యూస్: సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని సహకార సంఘాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సహకార బ్యాంకు వద్ద దీక్ష చేపట్టి ర్యాలీ ద్వారా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాలకు వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మొవ్వ మాట్లాడుతూ జి. ఓ నెం. 36 వెంటనే అమలుపరిచి 2019 2024 పెండింగ్ లో వున్న వేతన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలన్నారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమాను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి, అనేక సంఘాలలో ఉద్యోగుల జీతభధ్యలను డ్యూటు పద్దు నందు ఉంచడం జరిగిందని ఈ డ్యూటు పద్దులను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. 2019 తరువాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి కూడా జి.ఓ నెం.36 అమలు పరచాలన్నారు.పి.ఏ.సి.ఎస్ ల ద్వారా కాకుండా, డి.సి.సి.బి ల ద్వారా రైతులకు డైరెక్ట్ గా ఋణాలు ఇస్తున్నారని దీనివలన పి.ఏ.సి.ఎస్ నిర్వీర్యం అయిపోవీచున్నవని ఈ విధానాన్ని మార్పు చేసి అన్నీ సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘాలు చెల్లించిన షేరు ధనంపై కనీసం 6 శాతం డివిడెంట్ లేదా కనీసం 6శాతం వడ్డీ చెల్లించాలని సిబ్బంది బదలీలు జరగాలంటే డి.ఎల్.ఎస్.ఎఫ్ ను అప్కాబ్, డిసీసీబీ లు, పిఏసిఎస్ లతో ఏర్పాటు చేసి 3 సంవత్సరాల నిబందన కాకుండా నిరవదకంగా కొనసాగించి బదిలీలు చేయాలని కెపాసిటీ టూ పే నిభందనలకు సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలను డి ఎల్ ఎస్ ఎఫ్ ద్వారా నిరవధికంగా చెల్లించాలని, ప్రస్తుతము పనిచేయుచున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్ లను సీనియార్టీ ప్రాతిపదికిన జిల్లాలో ఖాళీగా ఉన్న సి.ఇ.ఓ పదవులను వీరితో భర్తీ చేయాలన్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డి ఎల్ ఈ సి ద్వారా రిక్రూట్మెంట్ జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

గుంటూరు జిల్లా అధ్యక్షులు కొండవీటి చిన్నారావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రావు,

కోశాధికారి షేక్ మహబూబ్ బాషా, బాపట్ల జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, కోశాధికారి బొర్రా శ్రీనివాసరావు సభ్యులు వేములపల్లి శ్రీనివాసరావు రాజా బొడ్డు వారి పాలెం కైతేపల్లి ఇసుకపల్లి మంత్రిపాలెం సహకార సంఘాల సీఈఓ లు బి కుమార్ రాజా బి సురేష్ బాబు పి నాగజ్యోతి బాపట్ల జిల్లా సహకార సంఘాల ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరే పల్లి సీఈవో శ్రీనివాసరావు, రాంప్రసాద్ గూడవల్లి సిఈఓ కొండేటి హెబ్బేజు, పూడివాడ కేఎస్ రామయ్య, నగరం సీఈవో లక్ష్మణరావు రాములు స్టాప్ అసిస్టెంట్లు కే సుబ్రహ్మణ్యం ఏ వెంకటేశ్వరరావు శ్రీకాంత్ సిహెచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్ఆర్సిపి రైతు విభాగం సంయుక్త కార్యదర్శికి పూలమాలతో సత్కారం



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో నూతనంగా వైఎస్సార్సీపీ రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావును వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి రేపల్లె , వేమూరు నియోజకవర్గ పరిశీలకులు చేజెర్ల నారాయణరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జోగి రాజా , ఆడే చందు , పులి శ్రీను, బి పాల్ వైయస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శి ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు ను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కారంచేడులో పదో తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు: కలెక్టర్

కారంచేడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని వై ఎన్ ప్రభుత్వ పాఠశాల నందు ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రకటించారు .

## బీసీ సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి





పామూరు, మేజర్న్యూస్: పోరాటయోధుడు, ప్రజా ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యాదవ జాతి ముద్దుబిడ్డ బోడె రామచంద్ర యాదవ్ సారథ్యంలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో బీసీల సింహగర్జన భారీ బహిరంగ సభ జరగనుందని నక్కా దినేష్ యాదవ్, రవి యాదవ్ తెలిపారు. ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటలకు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, విజయవాడ–గుంటూరు హైవే పక్కన జరుగుతుందని ప్రతి గ్రామం నుండి యాదవ సోదరి, సోదరులు ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ, పేద ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## భీమవరంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'



ఉలవపాడు, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మండలంలోని భీమవరం గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సురేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జీరో వేస్టేజ్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు, డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం నిర్వహణపై కరపత్రాల పంపిణీ, ఐవిఆర్ఎస్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



## సిసి రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని వేములపాడు బస్టాండ్ సెంటర్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు హనుమంతునిపాడు గ్రామం కంభం వేములపాడు రోడ్డులోని సిసి రోడ్లను ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహాడ్డి పరిశీలించారు. రోడ్ల నాణ్యతను అధికారులన అడిగి తెలుసుకున్నారు అలాగే కుల మత పార్టీ భేదం లేకుండా ప్రతి బజారుకు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు (రైల్వే కాంట్రాక్టర్ బెంగళూరు) గంటా శ్రీనివాసులు, రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మురహర నరసయ్య, మండల యూనిట్ ఇంచార్జి దేవి రెడ్డి రాజారాం రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో తనిఖీ

బాపట్ల, మేజర్న్యూస్: తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో గ్లోరియా శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయ రికార్డులను సమగ్రంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. సిబ్బంది హాజరు నమోదు, విధుల నిర్వహణ తీరును తనిఖీ చేశారు.కంప్యూటర్ విభాగాన్ని సందర్శించి పట్టాదారు పాసుపుస్తకాలు, కుటుంబ సభ్యుల ధృవపత్రాల అర్జీల పరిశీలన చేశారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని విచారణ కొరకు ఫీల్డ్ లో ఉన్న యెడల ఫోన్ లో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు తహసీల్దార్ షేక్.సలీమా సహా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గృహ నిర్మాణ పనుల వేగవంతంగా చేపట్టాలి

పుల్లలచెరువు, మేజర్న్యూస్: ప్రధానమంత్రి జన్మన్ పథకంలో భాగంగా గారపెంట గ్రామ పంచాయతి పరిధిలో హౌసింగ్ ఉగాది లక్ష్యాల సాధనపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం హౌసింగ్ పనుల పురోగతిని పరిశీలించి, గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలపై సమీక్ష చేసింది.హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా ఎంపీడీవో మరియదాసు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. టార్గెట్ల సాధనలో ఎలాంటి ఆలస్యం చోటు చేసుకోకుండా ప్రతి స్థాయిలో సమన్వయం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శివ శంకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని ఆర్.ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్లో గల 11kv పెరల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు. ఆదివారం 11కెవి పెరల్ ఫీడర్లో ఉన్న అనగా ఆర్.ఎల్.పురం పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 11.00 నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, విద్యుత్ శాఖ, చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.